# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 26, అక్టోబర్ 2023 | 16 పేజీలు




2 లో..

## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో కేసిఆర్ గెలుపు కోసం ప్రార్థించిన కోలేటి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్స వాల వీక్షణ పరమ పవిత్రమైందని, అందులో ముఖ్యంగా చక్రస్నాన ఘట్టం అత్యంత పవిత్రమైందని, ఆ సమయంలో కోరిన కోరికలు నెరవేరుతాయన్నది భక్తుల సంపూర్ణ విశ్వాసమని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు.

## రామగుండంలో చతుర్ముఖ

# పోటీ

### ఈసారి పోటీ ఆషామాషీ కాదంటున్న పరిశీలకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ ఈ సారి ఆషామాషీ కాదని రాజకీయ వర్గాలు, పలువురు ప్రముఖులు, పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటికీ జరిగిన మూడు ఎన్నికలు ఒక ఎత్తు అయితే ఈ సారి గెలుపును అత్యంత ప్రతిష్టాత్మకమైన గెలుపుగా పోటీలో ఉన్న అభ్యర్థులే అంటున్నట్లు వినికిడి. ఎందుకంటే రామగుండంలో రెండు సార్లు వరుస విజయాలు కైవసం చేసుకొని, మూడవ సారి అనూహ్య రీతిలో పరాజయం పొందిన మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఈ సారి గెలుపే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగినట్లు కనిపిస్తుంది. ఈ సారి గెలుపు ఇక తనకు చివరి అవకాశం అని, ఈ ఒక్కసారి అవకాశం ఇస్తే తన సత్తా చూపిస్తానంటున్నారు.



2 లో..

## నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి



2లో...

**కరీంనగర్, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో చేపట్టే నామినేషన్ ప్రక్రియ కొరకు ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి తెలిపారు. బుధవారం చొప్పదండి, కరీంనగర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. నామినేషన్ ప్రక్రియ కొరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని, నామినేషన్ స్వీకరించే రోజు నుండి ప్రక్రియ ముగిసే వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కార్యాలయానికి 100 మీటర్ల వరకు దారిని, దుకాణాలు మూసివేయాలని, ఎన్నికల నిబంధనల మేరకు మాత్రమే నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిని అనుమతించాలని సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు పోలీసులకు సహకరించాలి

### జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



16లో...

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

## రాష్ట్రాన్ని దొంగల చేతిలో పెట్టకండి

### - కేసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి - మంత్రి గంగుల కమలాకర్



2 లో..

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్, బీజేపీ వంటి దొంగల చేతిలో పెట్టవద్దని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ శివాలయం కాపు వాడలో మంత్రి గంగుల ప్రచారం నిర్వహించారు.

# రామగుండంలో చతుర్ముఖ పోటీ

**మొదటి పేజీ తురువాయి..**

రెండు సార్లు ఓటమి పాలైన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఈ సారి గెలుపుపై కసితో ఉన్నారు. గెలుపు అనే దాని అంతమ చేస్తానని, అందుకే ఈ సారి లీడర్ల కంటే అత్యధిక ప్రాధాన్యత ప్రజలకు ఇచ్చి, వారిని ప్రతి గడప గడప టచ్ చేసి ప్రతీ ఒక్కరితో సంభాషణలు చేస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాజుకు మరో కలిసి వస్తున్న అదృష్టం ఏమిటంటే ఆయన భార్య మనాలీ రాజ్‌ఠాకూర్ కూడా ఆవో కూడా ఎన్నికల ప్రచారం, అందులో సాటి మహిళల హృదయాలను కదిలించే మాటలతో ఆమె ఎదుటి వారి మనస్సును దోచేస్తున్నారు. మనాలీ రాజ్‌ఠాకూర్ కూడా దాదాపుగా గ్రామీణ ప్రాంతాలతోపాటు కార్పొరేషన్ పరిధిలోని యాభై డివిజన్లలో పర్యటన చేస్తూ మహిళలతో కలిసి ఆమె ప్రచారం చేయడం మక్కాన్‌సింగ్‌కు కలిసి వచ్చే అదృష్టంగా భావించవచ్చు. ఇక అధికార పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ సారి తన గెలుపు నల్లేరుపై నడకని అంటున్నారు. బిఆర్ఎస్‌పార్టీ ఓట్ల కోటా కెసిఆర్ అనుసరిస్తున్న సంక్షేమ పథకాలు తనను గెలిపించి తీరుతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ పాలన ఆకాంక్షించే ప్రతీ ఒక్కరూ తన గెలుపునకు కృషి చేస్తున్నారని చందర్ వ్యాఖ్యానించారు. ఇక ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలోకి మొట్టమొదటి సారిగా భాజాపా అభ్యర్థిగా దిగిన కందుల సంధ్యారాణి కూడా గెలుపు కోసం ఆచి తూచి తన దైన శైలిలో అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. పోటీలో ఈ నలుగురు మాత్రమే గాకుండా మరిన్ని జాతీయ పార్టీల అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధం అవుతున్నారు. మరికొందరు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.

# రాష్ట్రాన్ని దొంగల చేతిలో పెట్టకండి





**మొదటి పేజీ తురువాయి..**

మంత్రి ప్రచారానికి వేలాదిగా అభిమానులు, తెరాస శ్రేణులు తరలి వచ్చారు. మహిళల మంగళహారతులు, కోలాటాలు, డప్పు చప్పుళ్ళ మధ్య ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ .. కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే మన ఇంటి పార్టీ బీఆర్ఎస్‌కే ఓటేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ రాక ముందు అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఎక్కడ చూసినా మట్టి రోడ్లు, ఇరుకు రోడ్లు, రోడ్లపై వంగిపోయిన కరెంటు స్థంబాలు దర్శనం ఇచ్చేవని అన్నారు. కాంగ్రెస్ పాలనలో శివారు కాలనీలకు ఆటో వాళ్ళు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వద్దకు వెళ్ళి నిధులు అడిగితే వెకిలిగా నవ్వాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్‌లో అభివృద్ధికి నిధులు అడిగిన వెంటనే సీఎం కేసిఆర్ వందల కోట్లు నిధులు కేటాయించారని, ఎక్కడ చూసిన నిధులు అడిగిన వెంటనే సీఎం వందల కోట్లు నిధులు కేటాయింఆరు. ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, హైద్రాబాద్ తరువాత కరీంనగర్‌ను రెండో నగరంలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. బీజేపీ కాంగ్రెస్ పార్టీల అధిష్టానం ఢిల్లీలో ఉంటాయని, ఢిల్లీ, ఆంధ్ర పాలన మనకెందుకని అన్నారు. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని సీఎం కేసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అధిష్టానం ఢిల్లీలో ఉంటాయని కేసిఆర్ ప్రభుత్వం మళ్ళీ అధికారం వస్తేనే అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. తెలంగాణలో ఆంధ్ర, ఢిల్లీ పార్టీలకు ఏం పని అని, తెలంగాణ సంపాదను దోచుకునేందుకు ఢిల్లీ, ఆంద్ర పార్టీలు ఒక్కటవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తోడు దొంగలని, కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో కర్ణాటకలో గద్దెనెక్కిందని అన్నారు. కాంగ్రెస్ హామీలన్ని నీటి ముటలయ్యాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో శాంతిభద్రతలు దెబ్బ తింటాయని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో దూసుకుపోతుందని, దానికే నిదర్శనమే కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్, మెడికల్ కాలేజీ, వెంకటేశ్వర టెంపుల్, ఇస్కాన్ టెంపుల్ అని అన్నారు. కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నిత్యం ప్రజలకు మరో ఐదు సంవత్సరాలు సేవ చేసే అవకాశం కల్పించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, భారాస నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, డివిజన్ కార్పొరేటర్‌లు కూలమాలతి సంపత్‌రెడ్డి, నేతికుంట యాదయ్య, బీఆర్ఎస్ శ్రేణులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో కేసిఆర్ గెలుపు కోసం ప్రార్థించిన కోలేటి



**మొదటి పేజీ తురువాయి..**

ఈ మేరకు ఆయన బ్రహ్మోత్సవా సమయంలో తిరుమలలో శ్రీవారిని దర్శించుకొని, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డితో కలిసి బ్రహ్మోత్సవాల చివరి రోజున చక్రస్నాన ఘట్టాన్ని వీక్షించారు. ఆ సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సిద్ధించాలని కోరుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కెసిఆర్ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే ఈ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగుతుందని, అందుకే కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చే విధంగా దీవించాల్సిందిగా స్వామివారిని ప్రార్థించానని ఆయన అన్నారు. కెసిఆర్ హ్యాట్రిక్ సిఎంగా రాష్ట్ర పాలన పగ్గాలు చేపట్టడం తథ్యమని, ప్రముఖ సంస్థలు నిర్వహించిన సర్వేలు కూడా ఇదే విషయాన్ని నిర్ధారిస్తున్నాయని దామోదర్ తెలిపారు.

## నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



**మొదటి పేజీ తురువాయి..**

నామినేషన్ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రాఫీ చేయించాలని ఊచించారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిబంధనల మేరకు ఉదయం 11 గంటల కంటే ముందు మధ్యాహ్నం 3 గంటల తరువాత నామినేషన్‌లను స్వీకరించరాదని ఆదేశించారు. నామినేషన్‌ల స్క్రుటిని ఎక్కడ ఎప్పుడు నిర్వహిస్తారనే సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని, అందుకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. కార్యాలయాలలో వెంటనే వ్యయ పరిశీలన, సీ - విజిల్, కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, బ్యానర్‌లకు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి రిటర్నింగ్ అధికారి (ఏసీఎల్బీ) ప్రఫుల్‌దేశాయ్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారి కే.మహేశ్వర్, ఏసీపీ నరేందర్, కరీంనగర్, చొప్పదండి తహసిల్దార్‌లు రమేష్, నవీన్, నరేందర్, సీ.ఐ రవీందర్, చొప్పదండి మున్సిపల్ కమీషనర్ శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఫుడ్ కోర్టును ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా

*చిట్యాలరూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన గాంధీగుడి సమీపంలో చిట్యాల పురపాలికకు చెందిన దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు శీలా సత్యనారాయణ కుమారులు అభిలాశ్, వేణు నూతనంగా ఏర్పాటు చేసిన జాయ్ ఫుడ్ టమ్మీ ఫుడ్ కోర్టును బుధవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఫుడ్ కోర్టు స్టాళ్లను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నిర్వహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచి మర్రి జలెందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నార్మక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తేరట్‌పల్లి హనుమంతు, చందా రవీందర్, రంగా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య పాల్గొన్నారు.



## బిజెపి జన గర్జన సభను విజయవంతం చేయండి

*మోత్కూర్, ప్రభాతవార్త:*

బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 27శుక్రవారం సూర్యాపేటలో జరుగు భారీ జన గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మోత్కూర్ మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. బుధవారం మోత్కూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..బిజెపి తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం రామచంద్రయ్యను జిల్లాలోని బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యేలను గెలిపించాలని సూర్యాపేటలోని కొత్త వ్యవసాయ మార్కెట్లో భారీ జనగర్జన బహిరంగ సభను ఏర్పాటుచేసి సూర్యాపేట గడ్డను కాషాయపు మయము చేసి భారీ జన సమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ జన గర్జన సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర హోం మంత్రి అమీషా పాల్గొంటున్నారని కావున ఈ జన గర్జన సభకు మోత్కూరు ప్రాంతం నుండి పదివేల మందిని హాజరైనట్లు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆరేశ్రీను, ఎడ్ల రాము మహేశ్వరం, సంజీవ పద్మ, చేకూరి మల్లేష్, కందుకూరి ప్రకాష్, బత్తుల యాదగిరి. నిలిగొండమత్స్యగిరి శంబయ్య గౌడ్. హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# చేరికలతో బీఆర్ఎస్‌లో జోష్...

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



ఎమ్మెల్యే డా.రసమయి సారథ్యంలో కాంగ్రెస్,బీజేపీ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు మానకొండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్,బీజేపీపార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు రోజు రోజుకు భారీగా పెరగడంలో బీఆర్ఎస్ పార్టీలో జోష్ కనబడుతుంది.మండల పరిదిలోని పోలంపల్లి,నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్,బీజేపి పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తతో పాటుగా వివిద కుల సంఘాల నాయకులు,యువకులు బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రసమయి అన్న గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం బీఆర్ఎస్‌పార్టీ మైనార్టీ సెల్ తిమ్మాపూర్ మండల ఉపాధ్యక్షుడిగా మహ్మద్ నబీ,మండల యూత్ ఉపాధ్యక్షుడిగా కోతి రమేష్,మండల ప్రధాన కార్యదర్శిగా సంగాల పవన్,మండల విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడిగా గొట్టిపర్తి మధుకర్‌లను నియమిస్తూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉత్తర్వుల పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,మండల అద్యక్షుడు రావుల రమేష్,ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు తదితులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించకనే రాజీనామా

### - ఎలిగేడు మండలంలో టిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చిన సర్పంచులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



గ్రామాల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సహకరించకపోవడం వల్లే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఎలిగేడు,దూళికట్ట సర్పంచులు, సింధుజ,గొల్లె కావేరి భూమేష్‌లు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీలో చేరితే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని బిఆర్ఎస్ పార్టీలో చేరితే స్థానిక ఎమ్మెల్యే సహకరించలేదని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తే బిల్లులు రావడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడన్నారు. ఎలిగేడు మండల కేంద్రంలో ఈ సర్పంచి ధైర్యం చేసి 25 ఫీట్ల రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టి సీసీ రోడ్డు వేస్తే ఎమ్మెల్యే ఒక్క రూపాయి ఫండ్ కూడా పెట్టలేదని సర్పంచ్ సింధుజ అన్నారు. అభివృద్ధికి సహకరించి బిల్లులు ఇప్పించాలని అడిగితే ఎస్సీ సర్పంచని గౌరవం లేకుండా కనీస మర్యాద ఇవ్వలేదని ధూళికట్ట సర్పంచి గొల్లె ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీలో దళిత సర్పంచులకు దళిత నాయకులకు విలువలేదని కొంత మందిని దళిత బంధు ఇస్తామని నాయకులు తమ వెంట తిప్పుకొని ఆశల పల్లకిలో పూర్తిస్తున్నారని ఇప్పటికైనా దళితులు ఆత్మాభిమానాన్ని చంపుకొని ఆ పార్టీలో కొనసాగ వద్దని హితవు పలికారు.

## గోశాలకు ట్రాక్టర్ అందజేత

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని శాస్త్రి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఐశ్వర్య లక్ష్మి గోశాలకు ఒక ట్రాక్టర్‌ను బుధవారం అందజేశారు. గోవులకు సంబంధించిన గడ్డి, తదితర సామాగ్రిని సరఫరా చేయుటకు ట్రాక్టర్‌ను ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రి యువజన సంఘం అధ్యక్షుడు కోట గంగాధర్, సభ్యులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్‌లో వాహనాల తనిఖీ

జూలపల్లి,ప్రభాతవార్త :



వాహనాల తనిఖీ,ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో సుల్తానాబాద్ సీఐ కె జగదీష్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఏపి ఎఫ్ బెటాలియన్,జూలపల్లి పోలీస్ బృందం మారక ద్రవ్యాల గురించి ఆభరనాలు,మత్తు పానీయాలను పకడ్బందీగా తనిఖీ చేయడం జరిగిందని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

యువకులు జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామానికి చెందిన 60 మంది యువకులు మోతె బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్,మండల పార్టీ అధ్యక్షులు సురేంధర్‌రావు,సర్పంచ్ స్వప్న రాజేశ్వరరెడ్డి,రైతుబంధు సమితి కన్వీనర్ జుంబర్తి శంకర్,ఉపసర్పంచ్ వెంకటేష్,యూత్ మండల అధ్యక్షులు శేఖర్,గ్రామ శాఖ అధ్యక్షులు లోకిని చంద్రమౌళి,మండల పార్టీ ఉప అధ్యక్షులు తుమ్మ గంగాధర్,గంగమల్లయ్య,పిట్ట గంగాధర్,భూమయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్తు,నాయకులు దన్నపునేని శ్రీనివాస్,గంగారెడ్డి,పల్లికొండ రాజు,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజయ్య,సతీష్,మదాసు రవి,రంజిత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాపూర్ బ్రిడ్జి వద్ద బుధవారం కారు,బైక్ ఢీకొని బేగంపేట ఎక్స్ రోడ్,రత్నాపూర్ గ్రామానికి చెందిన కట్కూరి సాయితేజ(20) తండ్రి శ్రీనివాస్ కు తీవ్రగాయాలయ్యాయి. సాయితేజ తన పల్సర్ బైక్ టిఎస్ 22 హెచ్ 3788 పై సెంటినరీకాలని నుండి బేగంపేట ఎక్స్ రోడ్ కు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న జిల్లా అశోక్ కుమార్ కరీంనగర్ వాసి ఏపి 29 ఏసి 5752 తన కారులో కొయ్యూరు నుండి కరీంనగర్ వెళ్ళే క్రమంలో రత్నాపూర్ బ్రిడ్జి వద్ద కారు మరియు బైక్ ఢీకొట్టుకోగా సాయితేజ కాలు,చేయి కి దెబ్బ తగలగా,తలకు తీవ్ర రక్త స్రావం కావడంతో వెంటనే, స్థానిక వార్డు సభ్యులు బొంగురాల రవి చికిత్స నిమిత్తం సెంటినరీకాలనిలోని డిస్పెన్సరీకి తరలించగా,ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కియా హాస్పిటల్ కు తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న రామగిరి ఎస్సై పూర్తి వివరాలు తెలుసుకోని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన ఏనుగుల రవి(45)అనే వ్యక్తి కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇంట్లో ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు సీఐ మాదాసు రాజ్ కుమార్ బుధవారం తెలిపారు. మద్యానికి బానిస అయ్యాడు, దీంతో భార్యభర్తల మధ్య గొడవలు జరిగాయి. భార్య ఇటీవలే పుట్టింటికి వెళ్లిపోయింది. ఆర్థిక ఇబ్బందులు, మద్యానికి బానిస కావడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని మృతిచెందినట్లు తెలిపారు. మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

## ద్విచక్ర వాహనం చోరి

### పార్కు చేసిన 15 నిమిషాల్లోనే మాయం

ధర్మపురి,ప్రభాతవార్త :

గోదావరి స్నానం కోసం వచ్చిన ఓ భక్తుడి ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం ఎత్తుకెళ్లారు.బాధితుడు నరేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన మధుగంపల్లి నరేష్ తన అమ్మ,నాన్న,సోదరుడితో కలిసి ధర్మపురి గోదావరి స్నానానికి రావడానికి నిశ్చయించుకున్నారు.తన తల్లిదండ్రులను బస్సులో పంపించి తన సోదరినితో కలిసి,ద్విచక్ర వాహనంపై నరేష్ ధర్మపురికి వచ్చాడు.బస్టాండ్‌కు చేరుకున్నాక బస్టాండ్ పక్కన చెట్టు కింద తన టిఎస్ 02 ఇబి 0936 నంబర్‌గల స్పెండర్ ప్రో బైక్‌ను పార్కు చేసి బస్టాండ్‌లోకి వెళ్లాడు.తన తల్లిదండ్రులు బస్సు దిగగానే వారిని ఆటోలో గోదావరికి పంపించి తిరిగి 15 నిమిషాల లోపు తన బైక్ వద్దకు వెళ్లగానే బైక్ కనబడలేదు.చోరీకి గురైనట్టు గమనించి చుట్టూ ప్రక్కల వెతికాడు. చివరికీ పోలీసులకు పిర్యాదు చేశాడు.ఇది ఇలా ఉండగా కొద్ది రోజుల క్రితం ధర్మపురికి చెందిన ఓ వ్యక్తి యొక్క ద్విచక్ర వాహనాన్ని సైతం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న బిజెపి అభ్యర్థి శ్రావణి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి,చల్‌గల్ గ్రామంలో బుధవారం సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.భోగ శ్రావణి,మహిళలు.

# గల్ఫ్ కార్మికుల నిశ్శబ్ధం విప్లవం మొదలైంది

**గల్ఫ్ కార్మికల ఐక్యవేదిక**
**6నియోజకవర్గాల్లో పోటీ చేసి సత్తా చాటుతాం**

కోరుట్ల, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికులను మోసం చేశారని, గల్ఫ్ కార్మికుల నిశ్శబ్ధ విప్లవం మొదలైందని, కార్మికుల పక్షాన ఈ శాసన సభ ఎన్నికల్లో 6నియోజకవర్గాల్లో పోటీలో ఉంటున్నామని గల్ఫ్ కార్మికుల (జేఏసీ) ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగ్గిళ్ల రవిగౌడ్, రైతు ఉద్యమ నాయకులు చెన్నమనేని శ్రీనివాస్‌రావు అన్నారు. పట్టణంలోని ఇస్టా రెస్టారెంట్‌లో కోరుట్ల నియోజకవర్గ స్థాయి గల్ఫ్ కార్మికుల ఐక్యవేదిక సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో మొత్తం 28వేల మంది గల్ఫ్ కార్మికులున్నారని, ఈ కార్మికులంతా గల్ఫ్ దేశాల్లోని 24సంఘాలతో దుబాయ్ దేశంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏకగ్రీవంగా తీర్మాణం చేసుకున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు, రూ. 5లక్షల బీమా ఏర్పాటు చేస్తామని మోసం చేశారన్నారు. ఈ సారి బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మానిఫెస్టోలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఏలాంటి ఊసేత్తకపోవడంతో గల్ఫ్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15లక్షల మంది గల్ఫ్ కార్మికులున్నారని, కోరుట్ల నియోజకవర్గంలో 28వేల మంది గల్ఫ్ దేశాల్లో జీవనం సాగిస్తున్నారన్నారు. కరోనా సమయంలో క్వారెంటెన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అధికంగా డబ్బులు కాజేసి మోసం చేసిందని, కేంద్ర ప్రభుత్వం విమానాల చార్జీలతో గల్ఫ్ కార్మికులకు తీవ్ర భారం మోపిందని విమర్శించారు. కార్మికుల పట్ల చిన్నచూపినందుకు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీలను చిత్తుగా ఓడించామని, ఈ సారి ఎన్నికల్లో 6నియోజకవర్గాల్లో అన్ని పార్టీల నాయకులను ఓడించి విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల బాధలు తెలిసేందుకు సీయం కేసీఆర్ పోటీ చేసే కామారెడ్డి కార్మికులతో వంద వరకు నామినేషన్‌లు వేయిస్తామన్నారు. గల్ఫ్ కార్మికులను అవమానిస్తూ స్థానిక నాయకులు ప్రసంగాలు చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెబుతామన్నారు. రాష్ట్రంలోని సిరిసిల్లా, వేములాడ, కోరుట్ల, జగిత్యాల, బాల్కొండ, నిర్మల్ నియోజకవర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీల్లో ఉంటారని, స్థానిక రైతు సంఘాలను కలుపుకొని ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో గల్ఫ్ కార్మికుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బుత్కూరి కాంత, గల్ఫ్ కార్మికుల వ్యవహారాల ఇంచార్జీ మంద భీంరెడ్డి, జేఏసీ నాయకులు పెనుకుల అశోక్, సంగెం మోహన్‌రెడ్డి, బైరి రవి, కారం మారుతి, బీడీ కార్మిక నాయకులు రాపెల్లి శ్రీనివాస్, చెన్న విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఆపద మొక్కులు మొక్కే కాంగ్రెస్‌పార్టీ వాళ్లను నమ్మవద్దు

**సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్**

వెల్గటూర్,ప్రభాతవార్త :



ఎన్నికల వేళ గ్రామాల్లో ప్రజలను మభ్యపెట్టే ఆపద మొక్కులు మొక్కే కాంగ్రెస్‌పార్టీ వాళ్లను ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా బుధవారం ఎస్సీ కాలనీల్లో,మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాలకు,ఇండ్లలోని గడపగడపకు ప్రత్యేక్షంగా వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టి,కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మాల సంఘం అధ్యక్షులు జూపాక కిరణ్ ఆధ్వర్యంలో మహిళలు వీర తిలకం దిద్ది మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.అనంతరం పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.అనంతరం కాలనీ వాసులతో మాట్లాడారు.60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజల సంక్షేమానికి,అభివృద్ధికి ఏమి చేయలేదని,కానీ ఇప్పుడు ఎన్నికలు రాగానే గ్రామాల్లో ప్రజలు దగ్గరకు వచ్చి లేని పోని హామీలు చెప్పి,ఆపద మొక్కులు మొక్కుతున్నారని,వాళ్ల మాయమాటలకు లొంగకుండా కాంగ్రెస్‌వాళ్లను తరిమి కొట్టాలని ప్రజలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్ 200,గ్రామాల్లో రోడ్లు,మౌలిక వసతులు, త్రాగునీరు,సాగునీరు.ఎరువులు లేక రైతులు ఆత్మహత్యలు ఉండేవని,దళిత కాలనీలో ఎలాంటి మౌలిక వసతులు లేక అల్లాడి పోయే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.కెసిఆర్ పాలన 10 సంవత్సరాల కాలంలో సాగు,త్రాగునీరు,ప్రాజెక్టులు,24 గంటల కరెంటు,ఎరువులు, కళ్యాణలక్ష్మి,షాదిముబారక్,పెన్షన్స్, దళితబంధు, రైతుబంధు,రైతుభీమా, బిసిబంధు, గురుకులాలు,మెడికల్ కాలేజీలు,నెలకొల్పి ప్రగతిపథంలో దూసుకుపోతుందన్నారు.మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే వచ్చే 5 సంవత్సరాలు కడుపులో పెట్టి చూసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుధారామస్వామి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రం గౌడ్,జూపాక కుమార్,గంధ్ర విష్ణువర్ధన్‌రావు,గంధ్ర నర్సింగరావు,గుండా జగదీష్,రామ్‌రెడ్డి,చుక్క శంకర్‌రావు,ముగాల సత్యం,పెద్దురి భరత్,రంగు తిరుపతి,రాజేశ్వర్‌రెడ్డి,బోధకుంటి రమేష్,తిరుమల చారి,సింధూజ రెడ్డి,బిడారి తిరుపతి,కొప్పుల సురేష్,అనుమల తిరుపతి,బండామీది ముత్తయ్య,జీరెడ్డి మహేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

జైనథ్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటర్లు ఈసార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని బీజేపీ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి పాయల శంకర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన జైనథ్ శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు లోక ప్రవీణ్‌రెడ్డి, చిలుకూరి జ్యోతిరెడ్డి, జైనథ్, బీజేప మండల పార్టీ అధ్యక్షులు కటకం రాందాస్, కిసాన్ మోర్చా జైనథ్ మండల అధ్యక్షులు ఏనుగు రాకేష్‌రెడ్డి, జిల్లా మండల నాయకులు ఏనుగు రతన్‌రెడ్డి, జైనథ్ ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, సామ రమేశ్‌రెడ్డి, నారకట్ల ప్రతాప్ యాదవ్‌లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రూ.1,40,000 నగదు పట్టివేత

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని పిప్పర్‌వాడ టోల్ ప్లాజా వద్ద బుధవారం ఆదిలాబాద్ వన్‌టౌన్ ఎస్సై జి.నారాయణ ఆధ్వర్యంలో రూ.1,40,000 నగదును పట్టుకున్నారు. ఎస్సై జి. నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కారు షిఫ్ట్ నెంబర్ (ఎంహెచ్29బీవీ6646) పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని యావత్ మాల్ నుంచి ఆదిలాబాద్ వైపు వస్తున్న వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులో ఉన్న కార్ డ్రైవర్ ఆకాష్ బద్రీనాథ్ రాథోడ్ సన్నాఫ్ బద్రీనాథ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారికి 1లక్ష40,000 ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో ఆదిలాబాద్ స్టాటిక్ సర్వే లైన్స్ టీం అధికారులు కేసు నమోదు చేశారు.

# కోరుట్ల వార్త



## కోరుట్ల సేవాదల్ యువకుని రక్తదానం

కోరుట్ల, ప్రభాతవార్త



కరీంనగర్‌లోని చల్మెడ ఆనంద్‌రావు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముదిగొండ ప్రవీణ్‌కు చికిత్స నిమిత్తం ఏ-పాజిటివ్ రక్తం అవసరమవగా సమాచారం అందించిన మెట్‌పల్లి సంజీవ్ కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు విషయం తెలిపారు. స్పందించిన నాగరాజు సేవాదల్ సభ్యుడు కొక్కెర మధుచే రక్తదానం చేయించి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన మధును రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు, సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, అడ్డబాయ్స్ అధ్యక్షుడు కొక్కెర మహేష్, బొమ్మడి రాజులు అభినందించారు.

## పదవతరగతి స్నేహితుల ఆర్థిక సహాయం

జూలపల్లి,ప్రభాతవార్త :



మిత్రబృందం ఆర్థిక సహాయం,ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో తోటపల్లి సంతోష్ సూసైడ్ చేసుకని మరణించిగా నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని పదవతరగతి 2007 సంవత్సరానికి చెందిన స్నేహితులు అందరూ కలసి వారి కుటుంబానికి 14550 రూపాయల సంతోష్ కుమారుడు తోటపల్లి హర్షవర్ధన్‌కి ఆర్థిక సహాయం అందజేశారు.

## సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన జైనథ్ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని సోయా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా సహకార సంఘం అధికారి మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన జైనథ్ మార్కెట్ కార్యాలయ ఆవరణలో జైనథ్ పీఏసీఎస్ మార్కెఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, రైతులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం సూపరిండెంటెంట్ ఏఆర్ ఆత్మారాం, జైనథ్ సీఈఓ జి.గంగన్న, మార్కెట్ కార్యదర్శి కె.మధుకర్, జైనథ్ సహకార సంఘం ఆఫీస్ అసిస్టెంట్ ప్రశాంత్, కార్యదర్శి సుశీల్‌కుమార్, మార్కెట్ సూపర్‌వైజర్ శ్రీనివాసులతో పాటు ఆయా గ్రామాల సోయాబీన్ రైతులు పాల్గొన్నారు.

# మరో సారి ఆశీర్వదించండి... జీవితాంతం రుణ పడి ఉంటా

- ఇంకా అబద్ధాలతో అధికారం కోసం పాకులాడుతున్న కాంగ్రెస్ నాయకులు
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గ ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే... జీవితాంతం రుణ పడి ఉంటానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇంకా అబద్ధాలు చెబుతూ అధికారం కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే ఒక నమ్మకం, విశ్వాసమని, ఈ విషయాన్ని ప్రతీ కార్యకర్త, నాయకులు నమ్ముతున్నారని అన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అందరికీ సమ న్యాయం జరుగుతుందని ఆయన కార్యకర్తలకు భరోసా నిచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులు కొత్త కొత్త అబద్ధాలతో ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు వాటిని గమనిస్తున్నారని, కాంగ్రెస్ వారిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. కేశనపల్లి వద్ద తనను స్వాగతించేందుకు పార్టీ శ్రేణులు చూపిన ఉత్సాహం చూస్తుంటే ప్రత్యర్థికి డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితులు కూడా కనిపించడం లేదని ఆనందం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తి ఎన్నికల వరకు ప్రతీ ఒక్కరూ తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు సర్పంచ్‌లను, ఎంపిటిసిలను, కార్యకర్తలను కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులున్నారు.

## దుర్గాదేవి మంటపం వద్ద అన్నదానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో దుర్గ దేవి అమ్మవారికి మాతలు,భక్తులు పవిత్రంగా సమర్పించిన ఒడిబియ్యాన్ని అన్నప్రసాదంగా అందజేయగా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి సమర్పించిన చీరలను వేలం వేయగా భారీగా మాతలు,భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం మోతె తటాకంలో దీపోత్సవం కార్యక్రమంలో మాతలు,భక్తులు భారీగా పాల్గొని దీపాలను తటకంలో విడిచారని కనకదుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణ కుమారుని నిశ్చితార్థానికి హాజరైన జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్.రమణ కుమారుని నిశ్చితార్థానికి హాజరై దంపతులను ఆశీర్వదించిన జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్.వారితో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజారాంపెల్లిలో కొత్తపేట గ్రామంలో దుర్గాదేవి శోభయాత్ర

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి,కొత్తపేట గ్రామంలో దుర్గాదేవి శోభయాత్ర ఘనంగా వేడుకలు నిర్వహించారు. హనుమాన్ ఆలయం నుండి శోభయాత్రలో పాల్గొన్న ఎంపిటిసి మల్లేశం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని,కొత్తపేట గ్రామంలో రామాలయంలో ప్రతిష్ఠించి దుర్గమాతను రామాలయ పూజారి గణేష్ చారి చైర్మన్ న్యాతర మల్లేశం కోశాధికారి అట్లా జగన్మోహన్‌రెడ్డి,బొమ్మిరివేణి రాజేశం వారిలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.తదుపరి దుర్గాదేవి నిమజ్జనం చేసినారు.

## అనాథ వృద్ధులకు అన్నదానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల శివగాయత్రి అనాథ వృద్ధాశ్రమంలోని అనాధ వృద్ధులకు స్థానిక మున్నూరుకాపు రాష్ట్ర నాయకుడు పుప్పాల కిషోర్‌కుమార్ తన కుమారుడు మనిదీప్ అమెరికా నుంచి స్వదేశానికి వచ్చిన సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,టిబిసి జెఎసి రాష్ట్ర ఉపాధ్యాక్షులు పుప్పాల నర్సింగ్‌రావు,ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్,పెగడపల్లి సత్తయ్య,తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## బిజెపి పార్టీలో చేరిక

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం గౌరాపురం,నల్లగొండ గ్రామాల నుండి యువకులు,భారతీయ జనతా పార్టీలో బుధవారం కరీంనగర్ ఎంపి,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో జిట్టవేణి గంగయ్య,కాసాని అంజయ్య,కాసాని గంగయ్య,కాసాని కొండమల్లయ్య, కాసాని అంజయ్య,కాసాని నందయ్య,జిట్టవేణి అంజయ్య,కాసాని కొమురయ్య,కాసాని కనకయ్య,కాసాని వినయ్‌కుమార్,జిట్టవేణి సురేష్, గిట్టవేణి మహేష్,ఎండపల్లి అంజయ్య,గుండు మల్లయ్య,కడకుంట్ల గంగాధర్,ముదిరాజ్ గ్రామ శాఖ అధ్యక్షుడు,చిర్రవేణి మహేందర్,సిహెచ్ మల్లేశం, ఆర్ స్వామి,టి.శేఖర్,డి.మహిపాల్,ఆర్ రమేష్, పి.రమేష్, వి.కమల్, ఎల్.రమేష్,కె.ఆదిత్య,తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్‌రెడ్డి,చొప్పదండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొడిగ శోభ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బండ నరసింహారెడ్డి,బిజెపి మండల కార్యదర్శి కడకుంట్ల శోభన్,శక్తి కేంద్ర ఇంచార్జీ కాసాని గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల యూత్ కమిటీ,ఎస్సీ సెల్,బిసి సెల్,మైనార్టీ సెల్ కమిటీలు ఏర్పాటు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్,ఎండపల్లి మండలాలకు చెందిన మండల కమిటీ,యూత్ కమిటీ,ఎస్సీ సెల్,బిసి సెల్,మైనార్టీ సెల్ కమిటీలను బుధవారం రోజున నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్(మాజీ జెడ్పి చైర్మన్),మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి,చేతుల మీదుగా కమిటీ సభ్యులకు నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మద్దుల గోపాల్‌రెడ్డి,అధికార ప్రతినిధి గాజుల విజయ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్,గెల్లు శ్రీనివాస్,సోంశెట్టి రమేష్,వెంకట స్వామి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణ కుమారుని నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ కుమారుడు చిరంజీవి మణికంఠ,కుమారి వైజయంతిల నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కవిత, ఎంపి వెంకటేష్‌నేత,టిఎస్ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్.

## జోరుగా సాగుతున్న జాన్సన్ నాయక్ ప్రచారం

- గ్రామాలను చుట్టేస్తున్న ప్రచార రథాలు

పెంబి, ప్రభాతవార్త :

రాష్ట్రంలో జరుగనున్నర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఖానాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ రేఖానాయక్‌కు నిరాకరించి మంత్రి కేటీఆర్ మిత్రుడు బిఆర్ఎస్ నేత అయిన జాన్సన్ నాయక్‌కు ఇచ్చిన విషయం విధితమే. అయితే పార్టీ ప్రచారంలో మొదటినుంచి చురుకుగా ఉన్న జాన్సన్ నాయక్ ప్రతిపక్ష పార్టీల కంటే ఒక అడుగు ముందే ఉన్న అనేవిధంగా తన ప్రచార రథాలను రంగంలోకి దించారు. పదుల సంఖ్యలో ప్రచార వాహనాలను ఏర్పాటు చేసి వాటిలో ఎల్ఈడి టీవీలను అందుబాటులో ఉంచి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గత 10 సంవత్సరాల నుంచి బీఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ సాగుతున్నారు. మంగళవారం పెంబి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారానికి సిద్ధంచేసిన ప్రత్యేక ఐచర్ వాహనంలో వచ్చిన కళాబృందం జానపద పాటలతో బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను తెలిసేలా అవగాహన కార్యక్రమం చేపట్టారు.



# ధరణితో పెరిగిన భూ సమస్యలు

**రాష్ట్రంలో ధరణి సమస్యలు లేని ఊరు లేదు**
**ధరణిపై అదనపు రుసుం కెసిఆర్ పన్ను**
**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో జిల్లా కో ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం**
**ధరణిని సమీక్షించి,భూ సమస్యలు పరిష్కరిస్తాం**
**పటేల్,పట్వారీ వ్యవస్థ ఎప్పుడు రద్దు చేశారో తెలుసా అంటూ హరీష్‌రావుకు చురకలు...**
**తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష కాంగ్రెస్‌తోనే సాధ్యం**
**అవసరమైతే విఆర్ఎ,వీఆర్వో వ్యవస్థ పునరుద్ధరిస్తాం**
**విఆర్వో,వీఆర్ఎల రద్దుతో భర్తీ చేసిన 30 ఉద్యోగాలను తిరిగి భర్తీ చేస్తాం**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ధరణితో భూ సమస్యలు పెరిగి రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ధరణి సమస్యలు పరిష్కారం లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ధరణిని సమీక్షించి అవసరమైతే నూతన విధానం రూపొందిస్తామని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పటేల్,పట్వారీ వ్యవస్థ వస్తుందని హరీష్‌రావు అనడం హాస్యాస్పదమని,పటేల్,పట్వారీ వ్యవస్థ ఎప్పుడు రద్దు అయిందో హరీష్‌రావుకు తెలుసా అని ప్రశ్నించారు.కెసిఆర్ ఎమ్మెల్యే కాకముందు ఎన్‌టి రామారావు పటేల్,పట్వారీ వ్యవస్థ రద్దు చేశారని గుర్తు చేశారు.కెసిఆర్ వీఆర్ఎ,విఆర్వో వ్యవస్థను రద్దు చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యవస్థ లేకుండా పోయిందని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నివేదికలు ఇచ్చే వారు కరువయ్యారు.విఆర్ఓ,విఆర్ఎ వ్యవస్థను ఎందుకు రద్దు చేశారో సిఎం కెసిఆర్‌కు తెలియదని ఎద్దేవా చేశారు.విఆర్ఓ,విఆర్ఎల వద్ద మాత్రమే అవినీతి ఉందా ప్రభుత్వం పారదర్శకంగా నడుస్తుందా స్వచ్ఛమైన పాలన సాగుతుందా అని ప్రశ్నించారు.విఆర్వో,విఆర్ఎలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని,విఆర్వో,విఆర్ఎలు ప్రభుత్వ ప్రతినిధిగా ఉండేవారు.ఎన్నికల్లో ప్రధానపాత్ర పోషించారు.ధరణితో సమస్యలు పరిష్కారం కావడం కాదు.అసలు సమస్యలే ధరణితో పుట్టకొచ్చాయి.గ్రామాల్లో సమస్య ఉత్పన్నమైతే ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసి,పరిష్కరించుకునే వారు.జిల్లాలో అప్పిలేట్ వ్యవస్థను తొలగించి,భూ సమస్యలు ఉంటే కోర్టుకు వెళ్లమనడం సమంజసమేనా అని నిలదీశారు.ధరణితో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు.రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే పట్టా వస్తుందని అంటున్నారు.హస్నాబాద్ వద్ద భూమి కొనుగోలు చేసిన ఎమ్మెల్సీ కవితకే పట్టాదారు పాసుపుస్తకం జారీ కాలేదని,ధరణి పనితీరుకు ఇది నిదర్శనమన్నారు.పెగడపల్లి మండలంలోని వెంగలాయిపేట్‌లో వాస్తవంగా సాగు చేసుకుంటున్న వారిపేరు మీదే పట్టా అమలు కావడం లేదని,కెసిఆర్ బంధువు పేరు మీదే కొనసాగుతుందని,భూములపై అధిక స్టాంపు డ్యూటీ చెల్లించడం ఆర్థిక భారం అవుతుందని,అమ్మకపు పన్నుతో పాటు పట్టా మార్పిడికి అదనంగా రుసుము వసూలు చేస్తున్నారని,ప్రతి ఎకరానికి అదనంగా రూ.2500 వసూలు చేస్తున్నారన్నారు.వారసత్వ భూములకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా అమలుచేయడం రెవెన్యూ బాధ్యతని,ఉమ్మడి రాష్ట్రంలో వారసత్వ భూములకు ఎటువంటి రుసుము వసూలు చేయలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ధరణి సమస్యలు లేని గ్రామం ఏదైనా ఉన్నదా అని ప్రశ్నించారు.పిర్యాదుదారు వాదనకు వినకుండానే తిరస్కరిస్తున్నారు.ఎందుకు తిరస్కరిస్తున్నారో ఎవరికీ తెలియదని,ఎందుకు తిరస్కరిస్తున్నారో తెలియజేయాల్సిన బాధ్యత లేదా రాష్ట్రంలో లక్షలాది పిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి.గతంలో సాగుచేసుకుంటున్న వారిపేరు రికార్డుల్లో నమోదు చేసేవారు.ప్రస్తుతం కేవలం ధరణిలో పట్టాదారు పేరున్న వారిదే భూమి అంటున్నారని సాగు కాలం తొలగించిన ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదని కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే,ధరణిపై విశ్వాసం ఉంటే ఎన్నికల్లో ధరణి అంశంపై ఎన్నికల్లో పోటీకి వెళ్లాలని సవాలు విసిరారు.కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ఉమ్మడి రాష్ట్రంలో పట్టా మార్పిడి అమలు చేసిన విధానం అమలు చేస్తూ,ప్రస్తుతం పట్టా మార్పిడికి వసూలు చేస్తున్న రూ.2500 రద్దు చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన నివేదికలు ఇచ్చేందుకు వ్యవస్థ అవసరం ఉంది.అవసరమైతే విఆర్ఎ,విఆర్వో వ్యవస్థలను పునరుద్ధరిస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించుకుంది.ఉద్యోగాలు సృష్టించుకునేందుకా.. కొలువులకు కోత పెట్టేందుకా విఆర్వో,విఆర్ఏ వ్యవస్థలను రద్దు చేసి,ఇతర శాఖల్లో భర్తీ చేయడంతో 30వేల ఉద్యోగాలను నిరుద్యోగ యువత కోల్పోతున్నారు.ఇందుకేనా తెలంగాణ సాధించుకున్నది అని నిలదీశారు. విఆర్వో,విఆర్ఏ వ్యవస్థ రద్దుతో 30 వేల నిరుద్యోగ ఉద్యోగాలను కొల్లగొట్టింది కెసిఆర్.రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు నాలుగు నెలల్లో ధరణి అవకతవకలు సరిచేస్తామని,ధరణి సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం.ధరణిలో లోపాలను సవరించేందుకు నాలుగు నెలల్లో ప్రతి జిల్లాలో రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని,30 వేల ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు తిరిగే పోస్టులు భర్తీ చేస్తామని,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆకాంక్ష కాంగ్రెస్‌లోనే సాధ్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,బండ శంకర్,కొత్త మోహన్,పొలాస నందయ్య,దుర్గయ్య, రాజేంధర్,గాజుల రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలిలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడం బాధాకరం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని పద్మశాలి సంఘ కమ్యునిటి హాల్‌లో బుధవారం కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల పద్మశాలి సంఘాల ముఖ్య సభ్యులు సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజరాం, రాష్ట్ర నాయకులు రాపెల్లి సురేష్, మూడు మండలాల అధ్యక్షులు, వాడకట్టు సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో పద్మశాలీ బాంధవులకు ఏ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వలేదని పద్మశాలీలు అత్యధికంగా ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో పలు పార్టీలకు పద్మశాలి నాయకులు టికెట్‌కై దరఖాస్తు చేసుకున్నప్పటికి కేటాయించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇంకా అభ్యర్థులను ప్రకటించని వేనే పార్టీ వారు పద్మశాలీ నాయకుల పేరు ప్రకటించాలని లేనియెడల పద్మశాలీలు ఏకగ్రీవంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడితే మద్దతు ప్రకటిస్తామని ఇతర పార్టీలు పద్మశాలి వ్యక్తికి మద్దతు తెలుపుతామని టికెట్ ఇస్తే ఏకగ్రీవంగా కోరుట్ల నియోజకవర్గ పద్మశాలీలు మద్దతు తెలుపుతామని ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మెనిఫెస్టోలో ఏ పార్టీ కూడా పద్మశాలి యువతకు ప్రోత్సాహకరమైన ఉపాధి కల్పించే సదుపాయం చేయకపోవడం బాధాకరమని దీని ద్వారా సబ్బడి వర్గానికి చెందిన మనము ఏకతాటిపై నిలబడి కోరుట్ల నియోజకవర్గ పద్మశాలి



అభ్యర్థిని ఏకగ్రీవంగా గెలిపించుకుందామని, గెలిపించి ఇతర పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని తీర్మానించుకున్నటు ్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా అధ్యక్షుడు, మూడు మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

మల్యాల,ప్రభాతవార్త :



మండలంలోని మల్యాల,గుడిపేట,ముత్యంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను బుధవారం కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థల) చొప్పదండి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రపూల్ దేశాయ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన వసతులు ఏర్పాటు చేయాలన్నారు.కాగా మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన రెండు బూతులను ఒకే చోట బదిలీ చేయాలని ఆదేశించారు.గతంలో మండల పరిషత్ కార్యాలయంలో వేరువేరు గదుల్లో కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఈసారి అదికారులు మీటింగ్ హాల్లోనే రెండుకేంద్రాలను ఏర్పాటు చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.అయితే సమీప ఓటర్లకు అందుబాటులో ఉండే మండల కార్యాలయం కాకుండా మరొక చోటికి కేంద్రం తరలింపు ఓట్లకు ఇబ్బంది అవుతున్నందున గతంలో ఉన్న విధంగానే వేరువేరు గదుల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు.తహాశీల్దార్ పి.మునీంధర్,ఆర్ఐజి తిరుపతి,ఎంపిడివో వెంకటేశం,మల్యాల పంచాయతీ కార్యదర్శి రవీంధర్,అధికారులు పాల్గొన్నారు.

## సాగర్ అన్న పిలుపే రామక్క..సంజయ్ అన్న గెలుపే రామక్క

**-బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ పాటలతో బతుకమ్మ వేడుకలు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌ను భారీ మెజార్టితో గెలిపించాలని కోరుతూ మల్లాపూర్ మండల కేంద్రంలోని మహిళలు ఆటపాటలతో బుధవారం బతుకమ్మ నిమజ్జన వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు సాగరన్న పిలుపే రామక్క సంజయన్న గెలుపే రామక్క అంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని సమీపంలోని కాలువలు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార ్యక్రమంలో మహిళలు ఆకుల తేజశ్రీ, ఆకుల నక్షత్ర, పూరి మాలతి, ఊర ఇంద్ర, చిలువేరి వైశాలి, రాజేశ్వరి, నందిని, పద్మ, కళ్యాణి, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి

**-ప్రజలు పోలీస్‌లకు సహకరించాలి**
**-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక నిఘా**
**-కోనరావుపేట,నిమ్మపల్లిలో కేంద్రసాయుధ బలగాలతో కవాతు**
**-వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ**

కోనరావుపేట,ప్రభాతవార్త



త్వరలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటను జరుగు కుండా ప్రజలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు నిమ్మపల్లి గ్రామాల్లో పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ప్లాగ్ మార్చ్‌ను వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ జెండా ఊపి ప్రారంభించారు. గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని, శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికలకు సంబంధించి 200 మంది బృందంతో కూడిన కేంద్ర బలగాలు వచ్చాయన్నారు. ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.ఎన్నికల సందర్భంగా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గోడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగిలే ప్రజలు,ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యలల్లో భాగంగా బైండోవర్ చేస్తున్నామన్నారు. ఎన్నికలల్లో నగదు తరలించకుండా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నాని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ ప్లాగ్ మార్చ్‌లో చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై అంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మ్యాన ప్రసాద్

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త ః



కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శిగా, మీడియా ఇంచార్జిగా మ్యాన ప్రసాద్‌ను నియమిస్తూ పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. బుదవారం ప్రసాద్‌కు నియమాక పత్రాన్ని అందజేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా, మీడియా, ఆఫీస్ ఇంచార్జిగా మ్యాన ప్రసాద్ వ్యవహరిస్తారని ప్రకాష్ తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా తన నియమాకానికి సహకరించిన టిపిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆది శ్రీనివాస్, మాజీ అద్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డిలకు మ్యాన ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్ పాల్గొన్నారు.

### - నేడు బివై నగర్‌లో ప్రచారం

గురువారం ఉదయం 8 గంటలకు బివై నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్ తెలిపారు. బివై నగర్‌లోని బ్రహ్మంగారి గుడి నుంచి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## అట్టహాసంగా దసరా సంబరాలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలో దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ శాంతినగర్, విద్యానగర్, శ్రీరామ్‌నగర్‌లో జరిగిన జంబి(శమి)పూజ స్థలాల్లో జరిగిన పూజల్లో పాల్గొని ఆలయ బాలయిలతో ప్రజల్లో మమేకమై దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భుక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ విజయదశమి అంటేనే విజయాలకు సంకేతమని అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ప్రార్థించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలానికి చెందిన కందుల రమేష్, అలువోజు వెంకటేష్ బుధవారం మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చొప్పరి సదానందం వారికి పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, ఉపాధ్యక్షులు వైద్య రాజేందర్, వార్డు సభ్యులు గీట్ల రమాదేవి జనార్ధన్ రెడ్డి, గుట్ల శంకర్, బక్కతట్ల కుమార్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల నాయకులు మారం శ్రీనివాస్ రెడ్డి, ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి దాసరి పవన్ కుమార్, కేశనపల్లి, పారుపల్లి, మైదబండ, సర్వారం గ్రామాలకు చెందిన మరికొంత మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం జిల్లా జడ్పి చైర్మన్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, మహిళా మండల అధ్యక్షులు పప్పు స్వరూప, ఉప సర్పంచ్ భాను కుమార్ తదితరులున్నారు.




## మేడిగడ్డ బ్యారేజి మేడిపండు

**-మేడిగడ్డ పై సిబిఐతో విచారణ చేపట్టాలి**
**- సిరిసిల్లలో పూర్తి చేసిన చెక్ డ్యాంలలో అవినీతి**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్**

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః




మేడిగడ్డ నిర్మాణంపై సిబిఐ అధికారులతో విచారణ జరిపి ప్రజల అస్థులను కాపాడలాని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయంలో ఎన్నో ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో నిర్మాణం చేసిన ప్రాజెక్టులలో అవినీతి జరిగిందని అరోపించారు.సిరిసిల్ల,వేములవాడ నిర్మాణం చేసిన చెక్ డ్యాంలు కూలి పోవడం,బ్రిడ్జి కోట్టుక పోవడం జరిగిందని అన్నారు.కాళేశ్వర ప్రాజేక్టులో అవినితి జరిగిందని వాటిపై సిబిఐ విచారణ జరిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,అకునూరి బాలరాజు,కాముని వనిత, ఎల్లప్ప,వైద్య శివప్రసాద్, కళ్యాణ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణాన్ని సందర్శించిన జర్మని జిఐఎస్ఈ సంస్థ

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః



సిరిసిల్ల పట్టణాన్ని స్టడి టూర్‌లో భాగంగా జర్మని జిఐఎస్ఈ సంస్థ చైర్మన్ తామస్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భనంగా తామస్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం పది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. జిల్లాలను అదర్శవంతమైన జిల్లాగా నిలబడిందని అన్నారు. మొరుగైన సేవలు అందిస్తూ పార్కులు, వైద్య సేవల కోసం మెడికల్ కాలేజి, మెరుగైన రవాణ కోసం బైపాస్ రోడ్డులు ,కేజి టు పిజి విద్య సంస్థలు,వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించారు.అపెరల్ పార్కు వంటి పరిశ్రమలు ఏర్పాటు జరిగిందని అన్నారు.పండుగ సందర్భంగా అతిథిలకు మున్సిపల్ చైర్‌పర్సన్ తెలంగాణ సాంప్రదాయంలో వంటకలను అందించారు.వీరి వెంట శ్రీకాంత్,శ్యాం కల్వల తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో శారదా దేవి నిమజ్జనోత్సవం

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్‌లో బుధవారం భక్తిశ్రద్దలతో శారద దేవి నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రంగు రంగుల పూలతో అలంకరించిన ట్రాక్టర్‌పై శారదాదేవిని ప్రతిష్టించారు. డప్పుల భాజాలు డీజేల మధ్య మహిళలు యువతులు నృత్యాలు చేస్తూ నిమజ్జనోత్సవంలో సంతోషాలతో పాల్గొన్నారు.అనంతరం సమీప వాగులో , చెరువులో శారదాదేవిల విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

# పార్టీ సిద్ధాంతాలకు,కట్టుబడి ఎన్నో త్యాగాలు చేశాం

**- కార్యకర్తల అభిప్రాయాలకు కట్టుబడి ఉంటాం**

**- బిజెపి సీనియర్ నాయకుడు ముదుగంటి రవీందర్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పార్టీ సిద్ధాంతాలకు,కట్టుబడి ఎన్నో త్యాగాలు చేశామని,కార్యకర్తల అభిప్రాయాలకు కట్టుబడి ఉంటామని,బిజెపి సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు.బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో ముదుగంటి రవీందర్‌రెడ్డి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మొదట రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి అనేక మంది కార్యకర్తలు ఎన్నో త్యాగాలు చేస్తూ నేడు అధికారంలో పార్టీ ఉందని,1980-90 మధ్యలో ఎబివిపి,ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు సిద్ధాంతం పరంగా నక్సలైట్‌లను ఎదురొడ్డి పోరాటం చేశారని అన్నారు.జగిత్యాల గడ్డపై కూడా రామన్న,గోపన్నా,జితేందర్‌రెడ్డిలు జాతీయ వాద సిద్ధాంతం కోసం భారతమాత ఒడిలో ప్రాణాలు అర్పించిన చరిత్రను మర్చిపోవద్దని అన్నారు.12 ఏళ్లుగా జగిత్యాల నియోజకవర్గంలో,అనేక పోరాటాలు చేసినామని,స్థానిక సమస్యలపై పోరాటం చేసినామని, మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై చేసిన పోరాటంలో శ్రావణి రాజీనామాకు కారణం అయిందన్నారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న శ్రావణిని పార్టీలోకి చేర్చుకున్నారు.అయిన పార్టీ నిర్ణయం మేరకు మిన్నుకుంటి పోయామని అన్నారు.పార్టీయే మా కుటుంబం,మా కుటుంబం కూడా పార్టీకోసం అనేక త్యాగాలు చేసింది.పార్టీ మారే సమస్యే లేదు.పార్టీలో ఉండే పోరాటం చేస్తామని అన్నారు.పార్టీకోసం ఇన్నేళ్లుగా పనిచేసిన కార్యకర్తలను గౌరవించకుండా తమను సంప్రదించకుండా టికెట్ కేటాయించారంటే ఇందులో ఏదో దురుద్దేశ్యం,కుట్ర దాగి ఉందని అనుమానం కలుగుతుందని అన్నారు.నా పనితీరును చూసి గతంలో నాకు టికెట్ ఇచ్చారు.ఈ సారి కూడా టికెట్ వస్తుందని ఆశించినామని అన్నారు.కానీ నాయకులు,కార్యకర్తల మనోభావాలకు భిన్నంగా వేరే పార్టీ నుండి వచ్చిన శ్రావణికి టికెట్ ఇచ్చారన్నారు.టికెట్ వచ్చి మూడు రోజులైనా శ్రావణి గానీ,వాళ్ల కుటుంబం కానీ నన్ను సంప్రదించలేదని,నా దగ్గరికి వచ్చి సహకారం కోరలేదని అన్నారు. నాలుగున్నర ఏళ్లుగా కార్యకర్తలు క్షోభ అనుభవించారని, అవమానాలు ఎదుర్కొన్నారని,అయిన ఏనాడు బయటకు చెప్పలేదని, మనస్సులో పెట్టుకొని కుమిలి కుమిలి పోయారని అన్నారు.నాకోసం అన్నిటికి ఒర్చుకొని మౌనంగా ఉన్న కార్యకర్తలకు సదా రుణపడి ఉంటా, ఎల్లవేళల అండగా ఉంటానన్నారు.అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కార్యకర్తల అభిప్రాయంకు కట్టుబడి వుండాలని అన్నారు.కార్యకర్తల మనోభావాలకు వ్యతిరేకంగా పార్టీ నిర్ణయం తప్పని అధిష్టానం గుర్తెరుగాలని అన్నారు.కష్టపడి నిర్మాణం చేసుకున్న పార్టీని భూస్థాపితం చేసే కుట్ర చేద్దాం అనుకుంటే రవీందర్‌రెడ్డి చేతకాని వ్యక్తి కాదని అన్నారు.పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకం కాదని,పార్టీ నిర్మాణంను దెబ్బతీస్తే ఎంతకైనా తెగిస్తామని అన్నారు.గతంలో మా అన్నా పార్టీకోసం ప్రాణత్యాగం చేశాడని,నేను కూడా ప్రస్తుతం పార్టీని కాపాడుకునేందుకు ఏ త్యాగానికైనా సిద్ధమేనన్నారు.గత 12 ఏళ్లుగా పార్టీ పరిస్థితి అధిష్టానం దృష్టిలో ఉంచినామని ఫలితం రాలేదని అన్నారు.ఇంకా పార్టీని నష్టం చేయాలని చూస్తే ఊరుకోబోమని కార్యకర్తలకు చేతులెత్తి మొక్కుతున్నామని మీ ఒపికకు దండం పెడుతున్నా,నన్ను క్షమించండని అన్నారు.మా అన్న,మా నాన్న చనిపోయినప్పుడు కన్నీరు పెట్టిన.నేడు కార్యకర్తల అభిమానం,వాళ్ల ఒపిక చూస్తే కళ్లలో నుంచి నీళ్లు కారుతున్నాయని అన్నారు.ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించాల్సిన అవసరం ఉందని,చర్చించిన తర్వాతే అభ్యర్థికి బీఫాం అందించాలని అన్నారు.పార్టీని భ్రష్టు పట్టించాలని చూస్తే ఎంతకైనా తెగిస్తామని అన్నారు.ఇక్కడ కేటాయించిన టికెట్ బిజెపి గెలవడం కోసం కాదు.ఓ నాయకున్ని గెలిపించడం కోసం అని పార్టీ అధిష్టానం గుర్తెరుగాలని అన్నారు.

**మోసపూరితమైన కుట్రను త్వరలోనే బహిర్గతం చేస్తాం....** కార్యకర్తలు బిజెపి పార్టీ నిర్మాణ రక్షణకై ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనన్నారు.ఈ కార్యక్రమంలో సీపెల్లి రవీందర్,లింగంపేట్ శ్రీనివాస్,కౌన్సిలర్ గుర్రం రాము, భగవంతరావు, అంకర్, సుధాకర్, చంద్రశేఖర్‌రావు, విద్యా ఠాకూర్, కిషోర్ సింగ్, నారాయణరెడ్డి, మల్లేశం, బడే శంకర్, ప్రమోద్, విజయ్, ప్రభాకర్, లక్ష్మారెడ్డి, వెంకన్న, రాజిరెడ్డి, వెంకటరెడ్డి, మహేందర్, భరత్, బిక్షపతి, అశోక్, రమేష్, రాజు, లక్ష్మిరాజం, ప్రభాకర్, రాజ్‌కుమార్, మారుతి, బిట్టు సునీల్, సతీష్, రాజశేఖర్, బాలాజీ, రమేష్, రాజు, సాయి, సత్తి, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సునీల్‌రెడ్డికి మళ్లీ అన్యాయం జరుగుతుందా

**- సునీల్ వెంటే నడుస్తామంటున్న కార్యకర్తలు**

**- టికెట్ విషయంలో దోబూచులాడుతున్న అధిష్టానం**



**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గంలో ఏమాత్రం వట్టులేని భారతీయ జనతాపార్టీని నేడు అధికార ప్రతిపక్ష పార్టీలను ఢీకొనే స్థాయికి క్షేత్రస్థాయిలో నుండి పైకి తీసుకవచ్చిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డికి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించటంలో మీనమేషాలు లెక్కిస్తుండటాన్ని బిజెపి కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. చందుపట్ల సునీల్‌రెడ్డి అధికార బిఆర్‌ఎస్ పార్టీ నుండి రాజీనామా చేసి భారీ స్థాయిలో కార్యకర్తలతో బిజెపిలో చేరిన నాటి నుండి సునీల్‌రెడ్డి మంథని నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయటంతో పాటు గ్రామగ్రామాన పార్టీ జెండాలను ఏర్పాటుచేసి కార్యలను సమీకరించుకుంటూ నేడు అధికార, ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగారు. ఈనేపథ్యంలో బిజెపి పార్టీ పెద్దల ఆశీర్వదాలతో మంథని నియోజకవర్గంలో అటవీప్రాంత గ్రామాల్లో పర్యటించటంతో పాటు పాదయాత్రలు నిర్వహించి ప్రజల్లోకి బిజెపి పార్టీ చేస్తున్న, చేపట్టనున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని 228 బూత్‌కమిటీలకు సభ్యులను నియమించి వారికి పార్టీ పరంగా తగు సూచనలు, సలహాలు ఇవ్వటంతో పాటు పోలింగ్ సమయంలో ఏవిధంగా వ్యవహరించాలోవారికి ప్రత్యేక శిక్షణ సైతం ఇప్పించారు. నియోజకవర్గంలో బిజెపి క్యాడర్‌ను పూర్తిస్థాయిలో బలోపేతం చేయటంతో పాటు అధికార బిఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల నుండిఅనేక మంది నాయకులను కార్యకర్తలను బిజెపిలోకి తీసుకవచ్చి పార్టీని బలోపేతం చేశారు. ఇటీవలి కాలంలో బిజెపిలో మహిళలు వందలాదిమంది చేరుతుండటంతో పార్టీలో నూతన ఉత్తేజం వెల్లివిరిసింది. అంతకు ముందు తెలంగాణ ఉద్యమం సమయంలో టిఆర్‌ఎస్ లో ఉన్న సునీల్‌రెడ్డి గ్రామ గ్రామాన టిఆర్‌ఎష్ జండాలను ఎగురవేయటంతో పాటు నియోజవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసి పడేలా చేశాడు. ఆనాడు అధికార కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని నియోజకవర్గంలో టిఆర్‌ఎస్‌ను బతికించి ఉద్యమంలో ముందువరుసలో నిలబడ్డారు. కాగా తీరా ఎన్నికల సమయంలో సునీల్‌రెడ్డికి అధిష్టానం టికెట్ కేటాయించ కుండా ప్రజారాజ్యం పార్టీ నుండి టిఆర్‌ఎస్‌లో చేరిన పుట్ట మధుకు టిఆర్‌ఎస్ టికెట్ కేటాయించి చందుపట్ల సునీల్‌రెడ్డి అన్యాయం చేశారు. కాగా సునీల్‌రెడ్డికి జరిగిన అన్యాయం ప్రజలు నేటికి చర్చించుకుంటున్నారు. సునీల్‌రెడ్డికి ఒక్క సారి ఓటు వేసి చూద్దాం అనే స్థాయికి ప్రజలు సానుభూతితో ఉన్నారు. కాగా తనతో పార్టీకి వెట్టిచాకిరి చేయించుకుని తీరా టికెట్ మరోకరికి కేటాయించటం తో నిరాశ చెందిన సునీల్‌రెడ్డి కొంత కాలం మౌనంగా ఉన్నారు. తిరిగి టిఆర్‌ఎస్ పార్టీలో అడపాదడపా కార్యక్రమాల్లో మనసు చంపుకుని పాల్గొన్నాడు, తనకు రాజకీయ భవిష్యత్తు టిఆర్‌ఎస్ లో ఉండదని భావించి రాజీనామా చేసి బిజెపి చేరాడు. బిజెపిలో చేరిన సమయంలో మంథని నియోజకవర్గంలో పార్టీ ప్రభావం ఏమాత్రం లేదు. జీరో స్థాయిలో ఉన్న పార్టీని నేడు ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంలా బిజెపి పార్టీని నిలబెట్టాడు. కాగా తీరా ఎమ్మెల్యే టికెట్ విషయం వచ్చేసరికి పార్టీ అధిష్టానం సునీల్‌రెడ్డి కి టికెట్ కేటాయించటానికి మీనమేషాలు లెక్కిస్తున్నారు. సునీల్‌రెడ్డి కి టికెట్ కాకుండా ఇటీవల బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసిన చల్లా నారాయణరెడ్డికి బిజెపి టికెట్ వస్తుందని ప్రచారం జరుగుతుండటంతో సునీల్‌రెడ్డి అభిమానులు బిజెపి కార్యకర్తలు తీవ్ర నిరాశకు లోనైనారు. అదేవిధంగా నియోజకవర్గం ప్రజలు సైతం పాపం సునీల్‌రెడ్డి అంటూ సానుభూతి చూపుతున్నారు. ఇదిలా ఉండగా చందుపట్ల సునీల్‌రెడ్డి కి మంథని నుండి బిజెపి టికెట్ ను అధిష్టానం కేటాయించకుండా మరోకరికి కేటాయిస్తే తామందరము పార్టీ గురించి ఆలోచన చేయాలి వస్తుందని సునీల్‌రెడ్డికి అన్యాయం జరుగుతే తమ నిర్ణయం మరోలా ఉంటుందని పార్టీ క్యాడర్ బహిరంగా చెప్పుతున్నారు. తనకే టికెట్ వస్తుంది అధిష్టానంపై నమ్మకం ఉంది.

**చందుపట్ల సునీల్‌రెడ్డి...:** మంథని నియోజకవర్గం నుండి బిజెపి టికెట్ తనకే వస్తుందని తనకు పార్టీ అధిష్టానంపైన పూర్తి నమ్మకం ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి తెలిపారు. గతంలో తాను టిఆర్‌ఎస్ పార్టీని నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుండి పైకితీసుకరాగా తీరా సమయానికి టిఆర్‌ఎస్ అధిష్టానం టికెట్ మరొకరికి అమ్ముకుందని కుటుంబ పాలన కొనసాగుతున్న బిఆర్‌ఎస్ పార్టీ లాగా జాతీయపార్టీ బిజెపి ఉండదని అధిష్టానం పెద్దల సూచనల మేరకే తాను నియోజకవర్గంలో ఉంటూ పార్టీని ముందుకు తీసుకవచ్చానని నేడు ప్రధానపార్టీలకు బిజెపి ప్రత్యామ్నాయంగా తయారైందని ఆయన అన్నారు. తనకు పార్టీ అధిష్టాన టికెట్ కేటాయిస్తుందని మంథనిలో బిజెపి జెండా ఎగురవేయటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత సిఎం కేసిఆర్‌దే

**- కారు గుర్తుకు ఓటు వేయండి... రామగుండంలో గులాబీ జెండాకు మద్దతుగా నిలవండి**

**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనంతా ద్రోహం, నయవంచన, మోసం, కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మితే ప్రజలు మోసపోతారని, గోస పడుతారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 6, 7వ డివిజన్లలో ఎమ్మెల్యే ప్రజా ఆంకిత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అడుగడుగునా ఎమ్మెల్యేకు బ్రహరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పాలన అంతా చీకటి మయం అని, 60 ఏళ్ల కాంగ్రెస్ పాలన మూలంగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కష్టాలు నెలకొన్నాయని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు తాము చేస్తున్నానని ఎమ్మెల్యే చందర్ తెలిపారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో రామగుండం కార్పోరేషన్‌లో 350 కోట్ల రూపాయల నిధులతో కార్పోరేషన్ అభివృద్ధికి పాటుపడ్డారని చెప్పారు. రామగుండం కార్పోరేషన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామని అన్నారు. 60 ఏళ్ల కాలంగా రామగుండం నియోజక వర్గ ప్రజలు ఎదురు చూస్తున్న మెడికల్ కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో ఈ ప్రాంతంలో ప్రారంభింపజేశామని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ తీసుకోవాలని, రెండు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. అందుబాటులో ఉన్న మెడికల్ కళాశాలలో మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో 120 కేసులను తాము అనుభవించాలని ప్రత్యేక రాష్ట్ర సాధనలో అలుపెరని పోరాటం సాధించానని చెప్పారు. తెలంగాణ భవితకు భరోసాగా సబ్బండ వర్గాలు లబ్ది చేకూరేలా టిఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి రూపొందించారని, ప్రజా ఆమోద యోగ్యమైన మేనిఫెస్టో అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాహిత మ్యానిఫెస్టో రూపొందించారని అన్నారు. మన కోసం మన సంక్షేమం కోసం పని చేస్తున్న బిఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రామగుండం నియోజక వర్గంలో బిఆర్‌ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మూల విజయారెడ్డి, కార్పొరేటర్ కల్వ స్వరూప శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు గంగ శ్రీనివాస్, అచ్చ వేణు, పీచర శ్రీనివాస్, కనకం శ్యామ్‌సన్, జాహీద్ పాషా, పోలాడి శ్రీనివాస రావు, చిన్నాల విజయ్ కుమార్, గుంపుల ఓదెలు, నారాయణదాసు మారుతి, బెంద్రం రాజిరెడ్డి, పెసరి స్వామి, వంగ వీరాస్వామి, నూనె లతా మోహన్, విశాల్ ఠాగూర్, వేణు, నారాయణ తదితరులున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి



**కోరుట్ల, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. పట్టణంలోని జువ్వాడి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కోరుట్ల శాసన సభ్యుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మేడిగడ్డ బ్యారేజ్‌లో సబ్ కాంట్రాక్టర్‌గా పనిచేసి నాసిరకం నిర్మాణాలు చేశాడని, ఇందులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడని జువ్వాడి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తిగా అవినీతితో కూడి లోపాలతో నిర్మాణం చేశారని, ఇది ప్రభుత్వ కనుసన్నల్లోనే జరిగిందన్నారు. మేడిగడ్డ ప్రాంతంలో బ్యారేజ్ నిర్మించడానికి అనువైన స్థలమే లేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి కానీ ఇతర మంత్రులు ఏ విధమైన ప్రకటన చేయకపోవడం బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణికి నిదర్శమన్నారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు ఎం.ఏ.నయీం, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు వసీం పాల్గొన్నారు.

# జిల్లా ప్రజల్లో నమ్మకాన్ని కలింగించే ఫ్లాగ్ మార్చ్

- జిల్లాకు చేరుకున్న 3 కంపెనీల బీఎస్ఎఫ్ బలగాలు
- ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లా యంత్రాంగంతో విధులు నిర్వహణ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.బీ.గోపి





**కరీంనగర్, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రజల్లో ఓటుపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించే దిశగా పోలీసు, బీఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.బీ.గోపి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు కమీషనర్‌తో పాటు కలిసి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు -2023లను ప్రశాంతంగా జరిపించే క్రమంలో 3 కంపెనీల బీఎస్ఎఫ్ బలగాలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఎంసీసీ, ఎంసీఎంసీ, స్టాటిక్ సర్వేలైన్ టీం, వీడియో సర్వే లైన్ టీం, ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో ఎన్నికల విధులను విజయవంతం చేయడంలో భాగంగా ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు బీఎస్ఎఫ్ బలగాలు జిల్లా యంత్రంగంతో మమేకమై విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలలో వీరిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

**సీపీ ఎల్.సుబ్బారాయుడు మాట్లాడుతూ ..** 2023 అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కరీంనగర్ జిల్లాకు 3 కంపెనీల బీఎస్ఎఫ్ బలగాలు చేరుకున్నారని, వీరిని మొదటగా కరీంనగర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో మరికొన్ని బాలగాలు జిల్లాకు రానున్నాయన్నారు. సమాజంలో, ప్రజల్లో భద్రత బావాన్ని పెంపొందించడంతో పాటు చట్టాన్ని ఉల్లఘించడం, చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం వంటి చర్యలు చేపట్టే వారికి భయాన్ని కల్పించే దిశగా పోలీసు, బీఎస్ఎఫ్‌లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 5 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి 4 ఎస్ఎస్‌టీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతరం ఫ్లాగ్ మార్చ్‌ని పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభించి ఒకటవ ఠాణా, రాజీవ్‌చౌక్, వైశ్యభవన్, గాంధీరోడ్, మంచిర్యాల చౌరస్తా, ఐబీ చౌరస్తాల మీదుగా గీతాభవన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు లక్ష్మీనారాయణరాజు, ఏసీపీలు నరేందర్, కరుణాకర్, విజయ్‌కుమార్, మాధవి, విజయ్‌కుమార్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం మరింత అభివృద్ధి

- అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే సమస్యలన్ని పరిష్కరిస్తా
- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ



**వేములవాడ, ప్రభాతవార్త:** కెసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, మూడోసారి ముఖ్యమంత్రిని చేసే వరకు నాయకులు, కార్యకర్తలు అలుపెరగకుండా శ్రమించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు అన్నారు. గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీ పేట, లింగంపల్లి, బొల్లారం, మల్లారం, జయవరం గ్రామాల్లో జడ్పి మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. హనుమాజీపేట గ్రామంలోనే ఈ తొమ్మిదిన్నరేళ్లలో 1540 మంది లబ్ధిదారులకు రూ.17.60 కోట్లు, లింగంపల్లి గ్రామంలో 981 మంది లబ్ధిదారులకు రూ.13.74 కోట్లు, బొల్లారం గ్రామంలో 554 లబ్ధిదారులకు 6.45 కోట్లు, మల్లారంలో 1241 మంది లబ్ధిదారులకు రూ.13.77 కోట్లు, జయవరం గ్రామంలో 402 మంది లబ్ధిదారులకు రూ.4.62 కోట్ల వివిధ పథకాల రూపంలో అందించడం జరిగిందని అన్నారు. గత వర్షాకాలంలో మూలవాగుకు వచ్చిన వరదలతో నష్టపోయిన పంటలను, ఇండ్లను స్వయంగా పరిశీలించి, ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడటం జరిగిందని, గెలిచిన ఆరు నెలల్లోపే మూలవాగు పరివాహక ప్రాంతాల ప్రజలు, రైతుల కష్టాలు తీర్చేందుకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. అలాగే చాలా గ్రామాల్లో సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, ప్రహారీ గోడల నిర్మాణం, బొల్లారం గ్రామానికి వెళ్లే రెండు రహాదారులు, అనుసంధాన రోడ్లు కావాలని స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చారని గెలిచిన ఏడాదిలోపు అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న, ప్రజలకు న్యాయం జరగాలన్న, బిఆర్ఎస్ పార్టీతో, సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని, చెప్పిన పనులన్ని చేసే సాహసం, ధైర్యం బిఆర్ఎస్ పార్టీకే ఉందని అన్నారు. కాంగ్రెస్, బిజెపిలవి ప్రణాళిక లేని పనులని, అమలు కానీ హామీలని, ఆ పార్టీల్లో సిఎం ఎవరవుతారో తెలియదని, నాయకులు ఎక్కడ ఉంటారో తెలియదని, ప్రజలు ఏమి చేస్తారో తెలియదని, వాళ్ల నాయకులు ఢిల్లీలో ఉంటే, తమ నాయకుడు మాత్రం ఇక్కడే ఉండి, అన్నింటిని అర్థం చేసుకొని, ప్రజల అవసరాలను తీర్చే నాయకుడని, ప్రజా సంక్షేమాన్ని కోరే నాయకుడని, అతనే సిఎం కెసిఆర్ అని, అలాంటి నాయకుడు మళ్లీ కావాలన్న, అందరికీ న్యాయం జరగాలన్న, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్న సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి బండ మల్లేశం యాదవ్, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, ఫ్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కటకం మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హనుమండ్లుతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరికలు ..** ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడ సమక్షంలో హన్మాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అన్నవేని శ్రీనివాస్ యాదవ్‌తోపాటు ఆయా కుల సంఘాల నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు 30 మంది, బొల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుర్ర పెద్ద నర్సయ్య, మల్లారం (రాజానగర్)కు చెందిన బిజెపి నాయకుడు గడ్డం హరీష్‌తోపాటు 30 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**అభ్యర్థికి అదిరిపోయే స్వాగతం...** అంతకు ముందు పర్యటనలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన చల్మెడకు స్థానిక మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో, కోలాటం ఆడుతూ స్వాగతం పలకగా, డప్పు చప్పుళ్లు, టపాసులు మోతలు, యువకుల కోలాహలం మధ్య పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. మల్లారం గ్రామంలో యాదవ సోదరులు గొంగడి వేసి, మేక పిల్లలను చేతుకు అందించి, అపూర్వ స్వాగతం పలికారు. ఈ క్రమంలో హన్మాజీపేటలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్‌కర్రతో చేసిన రైతు నాగలిని చల్మెడకు బహుకరించారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహంతోపాటు లింగంపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాలకు చల్మెడ పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

**పలువురిని పరామర్శించిన చల్మెడ...** ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగంపల్లి గ్రామానికి వెళ్లిన చల్మెడ ఆరోగ్య సమస్యతో బాధ పడుతున్న ఇన్ కేబుల్ మెనేజింగ్ డైరెక్టర్ (ఎండి) కొలిపాక నర్సయ్యను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అట్లాగే బొల్లారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈసంపల్లి సంతోష్ తల్లి, మాజీ ఎంపిటిసి కాంతమ్మను, బిఆర్ఎస్ పార్టీ జయవరం గ్రామ శాఖ అధ్యక్షులు చింతల్ కోటా మల్లేశం తల్లి రాజవ్వలను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలంటూ భరోసా కల్పించారు.

## కరీంనగర్ వార్త

# అవినీతి ప్రభుత్వాన్ని ఓడించాలి

- కాంగ్రెస్ జోరుకు బ జారవుతున్న కారు కాంగ్రెస్‌లో చేరిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచులు
- టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు



**ఎలిగేడు,ప్రభాతవార్త :** 9 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో పాలన సాగిస్తుందని ప్రలు విసుగు చెంది బిఆర్ఎస్ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం ఎలిగేడు,ధూళికట్ట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచులు సింధుజ,గొల్లే కావేరి భూమేష్‌లు పార్టీకి రాజీనామా చేసి విజయరమణారావు స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయన్న మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ కుటుంబం కొల్లగొట్టిందని విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఆంధ్ర కాంట్రాక్టర్లకు పనులు ఇస్తే నాణ్యత ప్రమాణాలు పాటించక మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇసుక దందాలో కోట్ల రూపాయల అవినీతి చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయనకి సీటు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటలో కూడా రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కటింగ్‌ల పేరుతో రైతులు నష్టపోతున్న స్థానిక ఎమ్మెల్యే ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేసి పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ధూళికట్ట,నారాయణపూర్,నీరుకుల్లా గ్రామాలకు చెందిన 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్,బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు వెంకటేశ్వరరావు,సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్‌రెడ్డి, దుగ్యాల శ్వేత సంతోషరావు,మాజీ సర్పంచులు బాలసాని పరశురామలగౌడ్, కొండ తిరుపతిగౌడ్,మాజీ జిల్లా జెడ్పిటిసి పడాల తార పరుశరాములుగౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి, ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, నాయకులు వద్దినేని రామారావు, అమ్ముల రమేష్, అమ్ముల శ్రీనివాస్, పుల్లారావు, రామచంద్రరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నామినేట్ పదవీ ఇవ్వాలని కోరిన మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ కొంకటి లింగమూర్తి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బుధవారం మలి దశ ఉద్యమం నుంచి బిఆర్ఎస్ పార్టీలో కష్టపడుతున్నానని, తనకు ఎమ్మెల్సీ గానీ, ఏదైనా రాష్ట్ర నామినేటెడ్ పదవీ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌కు మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ కొంకటి లింగమూర్తి వినతి పత్రం అందించి కోరారు. దానికి మంత్రి కెటిఆర్ సానుకూలంగా స్పందించారని, రాబోయే రోజుల్లో మంచి పొజిషన్‌లో ఉంటావని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.



# అవ్వలు మీ దయ.. ఒక్కసారి ఆశీర్వదించండి..

## మాట తప్పితే.. జీవితంలో నా ముఖం చూపించను.. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



రాజకీయాలలో అవసరాల నిమిత్తం ఎందరో పార్టీల వారు వస్తుంటారు.. పోతుంటారు.. నేను గత 15 సంవత్సరాలుగా మీ కండ్ల ముంగిట.. మీ బిడ్డగా మీ కాళ్లల్లో కదలాడుతున్నాను. రేపు రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ బాధ్యతలు చేపట్టబోతున్నారు.. అవ్వలు.. ఇక మీ దయ.. ఒక్కసారి ఓటు వేసి ఆశీర్వదించండి.. మీకు ఇచ్చిన హామీలు మాట తప్పితే నా ముఖం మీకు జీవితంలో చూపించను అంటూ.. ఓటు ఉన్న మనిషికి కోటి దండాలు పెడుతూ అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అటు గ్రామాలలో, ఇటు పట్టణ గల్లీలలో ప్రజల్లోకి చొచ్చుకుపోతూ ప్రాధేయపడుతున్నాడు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలతో పాటు 106 గ్రామపంచాయితీలతో పాటు రెండు మున్సిపాలిటీలలో ఇప్పటికే సుడిగాలిలా గ్రామాలు, గల్లీలు చుట్టేసారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరు వార్డులలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, బిఆర్ఎస్ నాయకులతో ఆరు వార్డులు కలియతిరిగారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ నేను మాటల మనిషిని కాను.. నేను ఇచ్చిన మాటను తప్పను.. ఏ వ్యక్తిపైన నేను ఎప్పుడు కోపానికి రానుగాక రాను.. నన్ను నమ్ముకున్న ప్రజలను, అధికారయంత్రాంగంగానీ, ద్వితీయ శ్రేణి నేతలు కానీ, దర్మబద్దమైన పనులు చేయక, వాళ్లను ఇబ్బందులకు గురిచేస్తే ఆ సందర్బాలలో మాత్రమే నేను కోపానికి వస్తాను. ఓటర్ దేవుళ్లు నన్ను అర్థం చేసుకోవాలని కౌశిక్‌రెడ్డి ప్రాధేయపడ్డారు. నేను హుజురాబాద్ నియోజకవర్గ బిడ్డను, మీరు నన్ను గెలిపించిన.. మీరు నన్ను ఓడించిన మీ గడప నీడను కూడా నేను బయటకు వెళ్లను అక్కడో కాలు.. ఇక్కడో కాలు వేసే వ్యక్తిని కాను. పదవులపై పెద్దగా వ్యామోహం లేదు. ఒక్కసారి ఐదు సంవత్సరాల పాటు మీ అందరి సేవ చేసుకోవాలన్నదే నా జీవిత ఆశయం అంటూ మహిళలకు కౌశిక్‌రెడ్డి చేతులెత్తి అభివాదం చేసారు. జమ్మికుంట, హుజురాబాద్ రెండు మున్సిపాలిటీలను పాత కరీంనగర్ జిల్లాకే ఆదర్శంగా అభివృద్దిలో తీర్చిదిద్దుతానని, అప్పుడే నా పనితనం బహిర్గతం అవుతుందన్నారు. నాయిని చెరువును మిని ట్యాంక్ బండ్‌గా, అంబేద్కర్, హౌసింగ్ బోర్డు కాలనీలలో శాశ్వతంగా వరదముంపుకు గురికాకుండా గెలిచిన ఆరు మాసాల్లో పనులు మొదలుపెడుతానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. హుజురాబాద్‌లో ఇచ్చిన హామీలు, జమ్మికుంటలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తానన్నారు. రెండు మున్సిపాలిటీలు 60వార్డులలో నూటికి నూరు శాతం పూర్తి స్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించి, ఈగలు, దోమలు లేని క్లీన్ సిటీలుగా మారుస్తానని కౌశిక్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. కేసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతుండడం వల్ల హుజూరాబాద్ అభివృద్దికి మహార్ధశ రానున్నదని, నియోజకవర్గ అభివృద్దికి వేసిన మాస్టర్ ప్లాన్‌లో వెయ్యికోట్ల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గ ప్రజల ముంగిట పెడుతానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గంలో ఎందరినో.. ఆశీర్వదించారు. మీ ఇంటి ముంగిట పుట్టి పెరిగిన ఈ బిడ్డను మీ బాధ్యతగా స్వీకరించి, నాకు ఓటు వేసి గెలిపించి, బరువులు, బాధ్యతలు నాపై మోపాలని కౌశిక్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ, హుజూరాబాద్ నియోజకవర్గంలో అధికార పార్టీ గెలిస్తే మీ అందరికి అండగా మీ అభివృద్దిలో బాసటగా నేను నిలుస్తానని చేతులెత్తి కౌశిక్ పేరు పేరున నమస్కరించారు. ఆయన వెంట మున్సిపల్ కౌన్సిలర్లు బిట్ల కళావతి, మొలుగూరి ప్రణీత, గుల్లి పూలమ్మ, మద్ది లావణ్యలతో పాటు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికల హోరు... సుడిగాలిలా చుట్టేస్తున్న ప్రచారాలు పోరు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది 5మండలాల పరిధిలో ఇప్పటికి బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రచార హోరు కొనసాగుతుండగా, అధికార పార్టీ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఇప్పటికే హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఇంచుమించు ఒకటిన్నర పర్యాయాలు సుడిగాలిలా చుట్టేసారు. బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన నాటి నుండి బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు ఇప్పటికే పలు మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి కండువాలు కప్పుకున్నారు. బుధవారం కమలాపూర్ మండలం కన్నూర్ గ్రామంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు యువజన సంఘాల నాయకులు అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తక్కల్లపల్లి సత్యనారయణ రావు ఆధ్వర్యంలో 50మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారం రోజుల క్రితం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు జవ్వాజి కుమారస్వామి ఆధ్వర్యంలో సుమారు 200మంది పై చిలుకు యువత బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి కండువా కప్పుకోవడంతో నియోజకవర్గంలో చేరికల పరంపర రోజురోజుకు హోరెత్తిపోతుంది. కొత్తగా పార్టీలో చేరే యువత తెలంగాణలో జరిగిన అభివృద్ది మన కళ్ల ముందు కనిపిస్తుంది. నియోజకవర్గంలో అభివృద్ది పనులకు కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి అందుతున్నాయంటూ పార్టీలో చేరిన యువనాయకులు మాట్లాడడం బిఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరుతున్నది. హుజురాబాద్ మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రితం సిటి సెంట్రల్ హాల్‌లో పెద్ద సంఖ్యలో



యువత పార్టీలో చేరడం, బిఆర్ఎస్ పార్టీలో జోష్‌ను తీసుకువచ్చింది. అటు కమలాపూర్ మండలంలో, వీణవంక మండలంలో గ్రామాలలో ఎదో ఒక చోట బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలకు చెందిన యువత అధికార బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపడంతో రోజు రోజుకు జోష్ పెంచుతుంది. ఏదిఎమైనప్పటికి బిజెపి పార్టీ అభ్యర్థి ఇంక ఇక్కడ పూర్తి స్థాయిలో ప్రచారం మొదలు పెట్టకపోవడం, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారాలు మొదలు పెట్టకపోవడంతో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐదు మండలాల పరిధిలో ఆ గట్టు మాదే.. ఈ గట్టు మాదే.. అంటూ ప్రచారంలో సుడిగాలిలా దూసుకుపోతున్నారు. దీనికి తోడు ఇతర పార్టీల వారు బిఆర్ఎస్ పార్టీలో చేరడం, అధికార పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగినట్లయింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, సీనియర్ నాయకులు దేశిని కోటి, సర్పంచ్ రాంచందర్‌రావు, రాకేష్, రమకాంత్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఒక్కసారి గెలిపించండి... కడుపులో పెట్టుకొని చూసుకుంటా

**- బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బంగారు తెలంగాణ దిశగా అభివృద్ధిలో పరిగెత్తుతున్న తెలంగాణ ప్రభుత్వం మరోసారి హ్యాట్రిక్ చేసేలా ప్రజలు దీవించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ ఎక్స్ రోడ్ నుంచి వందలాది ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా కదిలి దేవాపూర్ బరంపూర్ అర్లి, రుయ్యాడి, తలమడుగు, కొత్తూరు, సుంకిడి మీదుగా ఉండం గ్రామంలోని మండల బీఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మండలంలో మధ్యలో గల సుంకిడి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికి గజమాలవేసి అభిమానాన్ని చాటుకున్నారు. టపాసులు పేలుస్తూ గులాబీ రంగులతో ఆకాశాన్ని అంటే ఎలాస్మోక్‌లతో సుంకిడి బస్టాండ్ ఏరియా మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ఆయేషా గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో దాదాపు 2000పైగా జనాలు హాజరు కావడం కానీ విని ఎరుగని రీతిలో సమావేశాన్ని జరుపుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మాట్లాడుతూ నన్ను ఒక్కసారి దీవించండి ఐదు సంవత్సరాలు కడుపులో పెట్టుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్య నేతలు ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, మాజీ ఎంపీ గొడం నగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీ మాటలు నమ్మొద్దని, మాయ మాటలు చెప్పి అరిచేతిలో స్వర్గాన్ని చూపెట్టి మనల్ని ఉత్త చేతుల చేస్తుందని, 70 సంవత్సరాలు చూశాం వాళ్ల ఏ విధంగా మనల్ని అంధకారంలోకి నెట్టారు. ఈ పది సంవత్సరాల్లో తెలంగాణ ఎంతో అభివృద్ధి దిశగా హైటెక్ టెక్నాలజీలతో ముందుకు సాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు కారు గుర్తు అభ్యర్థి అనిల్ జాదవ్‌కు వేయాలని కోరారు. కార్యక్రమంలో బోథ్ ఇన్‌చార్జి గొడం నాగేష్, మండల కన్వీనర్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, వెంకటేష్, తాంసి జడ్పీటీసీ రాజు, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, జిల్లా నాయకులు సంజీవ్‌రెడ్డి, వసంత్‌రెడ్డి, సునీతారెడ్డి, ప్రకాష్, గంగాధర్, అభిరామ్‌రెడ్డి, రవి, పొచ్చన్న, రాజేశ్వర్, సర్పంచులు ఆనందరావు, మహేందర్, కరుణాకర్‌రెడ్డి, నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి

**ఎస్సై మహేష్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకుని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో గురువారం తలపెట్టిన రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయాలని గంభీరావుపేట ఎస్సై మహేష్ బుధవారం పిలుపునిచ్చారు. మండలానికి చెందిన పోలీస్ అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రక్తదానం చేసే వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తమ వివరాలు నమోదు చేసుకొవచ్చునని, లేనిపక్షంలో నేరుగా శిభిరానికి రావచ్చునని తెలిపారు. రక్తదాన శిభిరంలో పాల్గొన్న వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సర్టిఫికేట్ ప్రధానం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శిభిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీ

**కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల, ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమంలో పాల్గొని మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 2004 ఆనాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి 108 సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్మెంట్, పెన్షన్, రుణమాఫీ, వంటి ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు ఇండ్ల స్థలాలు, ఏకకాలంలో రుణమాఫీ, నిరుద్యోగభృతి, వంటి హామీలను సిఎం కెసిఆర్ మర్చిపోయారని, అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ నిలిచాడు. గెలిచిన నాలుగేళ్లలోనే వందల కోట్లు అక్రమంగా సంపాదించి తెలంగాణలోనే నెంబర్ వన్ అవినీతి ఎమ్మెల్యేగా పేరు పొందాడని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను ఇస్తామని ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు చెలివేరి నారాయణ, గోగురి మహిపాల్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, కాడరి మల్లేశం, నాగభూషణంరెడ్డి, పిడుగు ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రరెడ్డి, ఐలయ్య, చంద్రమోహన్‌రెడ్డి, రమణరెడ్డి, రాఘవరెడ్డి, స్వామి, అనిల్, సంతోష్, గంగాధర్, అంజయ్య, రాజయ్య, హుస్సేన్, మహేష్, షాదుల్ల తదితరులు పాల్గొన్నారు.

# మాయ మాటలతో మోసం చేసిన కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలి

**- ఆర్టీసీ కార్మికులను కోరిన మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్టీసీ కార్మికులకు మాయ మాటలు చెప్పి మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆర్టీసీ ఉద్యోగులను కోరారు. బుధవారం ఉదయం గోదావరిఖని ఆర్టీసీ కార్మికులను ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత సమస్యలపై కొట్లాడుతున్న తనను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, మాయ మాటలతో కార్మికులను మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెప్పాలని కోరారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటామని, కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, మీ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయం కల్పించాలని ఎన్నికల కమీషన్‌ను కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలున్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వహఖ అధ్యక్షుడిగా బారీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షుడిగా పెద్దపల్లికి చెందిన షేక్ అబ్దుల్ బారీ నియామకం అయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల్లో బారీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు అంజిరెడ్డి ప్రకటించారు. పెద్దపల్లి లారీ అసోసియేషన్ అధ్యక్షునిగా అనేక పర్యాయాలు పని చేస్తున్న బారీ లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారంలో చేసిన కృషిని గుర్తించి, రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించారు. భారీ ఎన్నిక పట్ల పెద్దపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం బుధవారం సభ్యులు బారీని ఘనంగా సత్కరించారు. తమ ఎన్నికకు సహకరించిన అందరికీ బారీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 31 వరకు ఫిట్ ఇండియా క్విజ్ రిజిస్ట్రేషన్ గడువు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఫిట్ ఇండియా క్విజ్ 2023లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువు అక్టోబర్ 31 వరకు ఉందని, ఆసక్తి గల వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 ప్రాంతీయ బాషలలో పరీక్ష నిర్వహించబడుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ప్రిలిమినరీ రౌండ్ కోసం అక్టోబర్ 31 వరకు వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, ప్రతి పాఠశాల గరిష్ట పరిమితి లేకుండా కనీసం ఇద్దరు విద్యార్థులను నామినేట్ చేయాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సూచించడంజరిగిందని, ఆసక్తి గల విద్యార్థులు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొనసాగుతున్న కొమురంభీం విగ్రహం ఏర్పాటు పనులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మన్యం వీరుడు ఆదివాసీ యోధుడు కొమురంభీం విగ్రహ పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు కొట్నాక్ బారికరావు తెలిపారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరుగుతున్న విగ్రహ నిర్మాణ పనులను సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు. త్వరతగతిన పనులను పూర్తి చేస్తామని, విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకుడు దుర్వా కృష్ణ ఉన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్‌బాబు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, నియమించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి ఏంటో చూపిస్తా

**- గడప గడపకు ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ధి ఏంటో చూపిస్తానని వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్, శివనగర్‌లో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. హామీ ఇచ్చిందంటే ఖచ్చితంగా చేసి చూపించే పార్టీ కాంగ్రెస్ పార్ట్ అని అన్నారు. మాట తప్పే అలవాటుకాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. అన్నీ వర్గాల ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్ణ సత్య ప్రసన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్ నియా మకం అయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్య క్షుడు, రామగుండం అ భ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ఆయనకు నియామకపు ఉత్తర్వు లను బుధవారం అంద జేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లా డుతూ తనకు ఈ అవకాశంకల్పించిన మాజీ మంత్రి, ఎఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిషలు శ్రమిస్తానని తెలిపారు.

## ఇంటింటికి కాంగ్రెస్ నాయకుల ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, క్లస్టర్ డివిజన్ ఇన్‌ఛార్జి దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బుధవారం ప్రచారం నిర్వహించారు. 6 గ్యారెంటీ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా బూతులో ఉన్నటువంటి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి నాగరాజు, మెతుకు అవినాష్, రజిత తదితరులున్నారు.

## ఎడ్లబండిపై బీజేపీ నాయకుల ప్రచారం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఏమాయికుంట గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో బీజేపీ నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం నుంచి ఇంద్రవెల్లి మండలం వరకు ఎడ్లబండిపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగం మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఖానాపూర్ నియోజక వర్గంలో బీజేపీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేశ్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎడ్లబండిపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి రోజు ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, ఎంపీటీసీ విజయ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చంపత్‌రావు, ముండే రాజేశ్వర్, సంతోష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దిలీప్, నాయకులు కేంద్రే ప్రహ్లాద్ పాల్గొన్నారు.

# స్థానిక బిడ్డను మరోసారి ఆశీర్వదించండి

**చొప్పదండి బిఆర్ఎస్ అభ్యర్థి**

**ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గ బిడ్డను అందరికి అందుబాటులో ఉంటూ సేవా చేస్తున్నానని మరోసారి అవకాశంఇచ్చి ఆశీర్వదించాలని చొప్పదండి నియోజక వర్గం శాసనసభ అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలోని మధురనగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీసునుప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సిఎం అభ్యర్థులు ఎక్కువ వాళ్లకు వచ్చే సీట్లు తక్కువ అన్నారు. అభ్యర్థులే ఫైనల్ కాలేదని పదిమంది సిఎంల అభ్యర్థుల పేర్లు బయటికి వస్తాయని అన్నారు. రోజుకో సిఎం అభ్యర్థితో ఆ పార్టీ ఇంకా కొట్లాడుకుంటునే ఉందని అన్నారు. వాళ్లంతటా వాళ్లే గ్రూపులు కట్టి ప్రభుత్వాన్ని కూల్చేసుకుంటున్నారని ఆ పార్టీకి ప్రధానమంత్రిగా చెప్పుకునే రాహుల్‌గాంధీ వస్తే కనీసం కరీంనగర్‌లో 500 మంది లేరని అన్నారు. రాహుల్‌గాంధీ వచ్చిన కూడా గ్రూపు కోట్లాటలు తగ్గలేదన్నారు. ఈ రాష్ట్రానికి కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష ఈ రాష్ట్రానికి కెసిఆర్ ఏ ధైర్యం తెలంగాణ ప్రజలకు కేసిఆర్ ఒక గొప్ప ఆస్తి ఆ విలువైన ఆస్తిని తెలంగాణ ప్రజలు కాపాడుకుంటరన్నారు. సంపద పెంచు పేదలకు పంచు అన్నదే కెసిఆర్ నినాదమని కెసిఆర్ ఆలోచన అదేనని కెసిఆర్‌లక్ష్యమని అన్నారు. అదే కాంగ్రెస్ పా ర్టీ బిజెపి వస్తే పేదోని కొట్టు పెద్దోనికి పెట్టు ఉన్న సంపద ఉడ్చి కాకులకు గద్దలకు పప్పు బెల్లాలెక్క పంచి పెడతారని అన్నారు. తెల్లరేషన్ కార్డున్న ప్రతి పేదింటికి కెసిఆర్ బీమా పథకం కింద ఐదు లక్షల బీమా ఇవ్వడం ప్రతి కుటుంబానికి సన్నబియ్య పంపిణి చేస్తామనడం ప్రతి పేదింటి మహిళకు 400 రూపాయలకే గ్యాస్ సిలెండర్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించారని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసరాను ఐదువేల రూపాయలకు దివ్యాంగులకు ఆరువేల రూపాయలు పెంచడం అభాగ్యులకు ఆర్థిక భరోసానిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అద్యక్షులు మేచినేని నవీన్‌రావు, ఎంపిపి శ్రీరామ్ మదుకర్, సింగిల్ విండో చైర్మెన్ తిరుమల్‌రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిజిపిఏ బాధిత కుటుంబానికి భరోసా...50కిలోల బియ్యం అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలపరిధిలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన టిజిపిఏ సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసారపు సదానందం నాయనమ్మ ఎల్లమ్మ ఇటీవల మృతిచెందగా, బుధవారం టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభు బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్ మాట్లాడుతూ టిజిపిఏ తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతుందన్నారు. నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల, కూలీల తల్లిదండ్రులు వారి పిల్లలను గురుకుల పాఠశాలలో చదివిస్తూ ఉంటారు. అలాంటి కుటుంబాల్లో వారి పెద్ద దిక్కును కోల్పోవటం ద్వారా ఆకుటుంబంలో విషాద ఛాయలు అలుముకుంటాయని అలాంటి కుటుంబాలను ఆదుకునేందుకు తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో తమవంతు సహాయంగా రాష్ట్ర అధ్యక్షుడు ప్రభు కృషిచేస్తారని కొనియాడారు. ఇతర పాఠశాలల తల్లిదండ్రులు టిజిపిఏ అనుబంధంగా పనిచేస్తూ పరస్పర



సహకారం అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసే పవన్, జిల్లా అధ్యక్షుడు జిడి.వెంకటస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సంగుపట్ల మల్లేష్, సదానందం గ్రామస్థులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన యువకుడు

**-అభినందించిన సొసైటి ఉపాధ్యక్షుడు సతీష్**

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఉండిటి దేవరాజ్ అనే యువకుడు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఇటీవల ఎంపికయ్యాడు. బుధవారం ఊటూర్ ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడ్ల సతీష్‌కుమార్ దేవరాజ్‌ను ఘనంగా సన్మానం చేపట్టారు. గ్రామానికి చెందిన మల్లయ్య కుమారుడు దేవరాజ్ కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించడం పట్ల అభినందించారు. గ్రామంలోని యువకులు దేవరాజ్‌ను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో ఉన్నతశిఖరాలకు ఎదగా లన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అమ్ముల కుమారస్వామి, యువకులు పాల్గొన్నారు.

## భూక్య జాన్సన్ నాయక్‌నను కలిసిన బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు

ఉట్నూర్, ప్రభాతవార్త:

విజయదశమి సందర్బంగా ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌ను బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతాంగ సమస్యలు పరిష్కారమే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయం

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని శంకులపల్లిలో కాంగ్రెస్‌లో చేరిన వార్డు సభ్యులు మహిళలు,యువకులు.జగిత్యాల పట్టణంలోని శంకులపల్లి అభివృద్ధి జరిగిందంటే అది కేవలం జీవన్‌రెడ్డితోనే అని స్థానిక వార్డు సభ్యులు మహిళలు,యువకులు తెలిపారు.గతంలో ఈ వార్డుకు వీధి దీపాలు కరెంటు స్తంభాలు,రోడ్డు లేని సమయంలో గతంలో జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలలలోపు శంకులపల్లిలో వీధివీధికి కరెంటు స్తంబాలు వీధి దీపాలు రోడ్లు వేసిన ఘనత జీవన్‌రెడ్డిది అని తెలిపారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ శంకులపల్లిలో కరెంటు స్తంభాలు వీధి దీపాలు రోడ్లతో పాటు ఈప్రాంతం అంతా రైతాంగం కూరగాయలు పండించుకుని పొద్దున పెట్టుకొని అమ్ముకుంటారని శంకులపల్లి రైతులను దృష్టిలో పెట్టుకొని మార్కెట్ చిట్టి తైబజార్ అంగడిచిట్టిని రద్దు చేశానని అనంతరం మరో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగడి చిట్టిని పునప్రారంభిస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగడి బజార్ చిట్టిని రద్దు చేసిన ఘనత జీవన్‌రెడ్డిది అని అన్నారు.40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయాల్లో ఎప్పుడు ఆడిన మాట తప్పలేదని శంకులపల్లిలో ఉన్న ప్రదాన రెండు సమస్యలు హనుమాన్ గుడి,స్మశాన వాటిక ఎమ్మెల్యే అయిన ఆరు మాసాలలో శంకులపల్లి సమస్యలను పరిష్కరిస్తానని జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# చొప్పదండి వార్త



## 28న సరస్వతి ఆలయంలో అన్నదానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్బంగా ఈనెల 28న అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీబాష్యం నవ్యకుమార్‌లు తెలిపారు. ఉదయమున అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం మద్యా హ్నం అన్నదానం సాయంత్రం పల్లకిసేవా, ఉంజాల్ సేవా ఉంటాయని తెలిపారు. భక్తులందరూ అధికా సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## సురభి కాన్వెంట్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిధిలోని మదురనగర్ చౌరస్తాలో సురభి కాన్వెంట్ హై స్కూల్‌లో 2007-08 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసుకున్న ఈ సమ్మేళనంలో దాదాపు 84 మంది విద్యార్థులు చదువుకున్న సమయంలో చేసిన చిలిపి చేష్టలను గురువులు బోధజంచిన విద్యా విధానాన్ని ఒకరినొకరు గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. అనంతరం ఆనాడు బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం, డైరెక్టర్ చిప్ప వీరనర్సయ్య, ఉపాధ్యాయులు దామోదర్, నాగరాజు, శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్, మల్లేశం, రాజేశం, రమేష్, గోపాల్‌రెడ్డి, ఆనందం, ఆంజనేయులు, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకల్లో జడ్పీటీసీ

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని సదాశివపల్లి గ్రామంలోని మీనాక్షి ఏసీ ఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు సోదరి కోటిచింతల కళ్యాణివేణుగోపాల్‌రావు కూతురు కీర్తన వివాహ నిశ్చితార్థ వేడకలో బుధవారం మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ హాజరై వారిని ఆశీర్విదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, మాజీ జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, బిఆర్ఎస్ నాయకులు కొట్టె నరేష్, పెంచాల లక్ష్మీనారాయణ, శాతరాజు యాదగిరి, దాసరి తిరుపతి పాల్గొన్నారు.

వేములవాడ వార్త

# సోషల్ మీడియాలో కించపరిచే విధంగా పోస్టులు పెడితే చర్యలు

**- ఎస్ఐ అశోక్**




చందుర్తి, ప్రభాతవార్త.

సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ హెచ్చరించారు. మన ఊరు మల్యాల అనే వాట్సప్ గ్రూప్ నందు రెండు వర్గాల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా పోస్టులు చేసిన పొంచెట్టి అంజయ్య, పాటి సుధాకర్, మల్యాల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను చందుర్తి తహశీల్దార్ ముందు బుధవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు సోషల్ మీడియా వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇతరుల మనోభావాలను ఇబ్బంది పెట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేసిన, పోస్టు చేసే దానికి లైక్, షేర్, ఫార్వర్డ్ చేసిన వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సోషల్ మీడియాలో ఎవరికైనా ఇబ్బందులకు గురి చేసే విధంగా పోస్టులు పెడితే, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఫొటోలు, వీడియోలు పోస్టు చేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన ఆనరు. అలాగే గ్రూప్ అడ్మిన్లపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మండలంలోని వాట్సప్ గ్రూప్ పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత ంగా ఉండాలని అన్నారు.

# వేములవాడలో గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదలు

**- దయచేసి వీరి సమస్యలు పరిష్కరించండి**

**- కడారి రాములు డిమాండ్**



వేములవాడ టౌన్, ప్రభాతవార్త.

వేములవాడ మున్నూరు కాపు సత్రం వెనుకాల పెద్దమ్మ గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదల సమస్యలపై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు మాట్లాడారు. 30 సంవత్సరాలుగా నివసిస్తున్నారని, కనీసం మంచి నీటి సౌకర్యం లేదని, పిల్లలు స్కూల్‌కు వెళ్లామంటే స్నానాలు చేయడానికి నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మంచినీటి సౌకర్యం కల్పించాలని, డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి తెల్ల దేవరాజ్, నిర్వాసితులు దావనవేణి బద్రి, దానవేని సమ్మవ్వ, జంపవ రాజు, నిర్వాసితులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ ఇంటింటి ప్రచారం

**- అడుగడుగునా జన నీరాజనాలు, దుకాణదారులు, స్థానిక ప్రజల ఆత్మీయ పలకరింపులతో పండుగ వాతావరణంలో కొనసాగిన ప్రచారం**



వేములవాడ, ప్రభాతవార్త.

గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి వేములవాడ పట్టణంలోని 9వ వార్డు (సుభాష్ నగర్), బద్దీ పోచమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి, సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందంటూ సూచించారు. అంతకు ముందు ప్రచారంలో భాగంగా వార్డులోకి వెళ్లిన చల్మెడ ముందుగా బద్ది పోచమ్మ అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ప్రచారం ప్రారంభించగా, వార్డులోని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవితో కలిసి మంగళహారతులతో, నుదుట తిలకం దిద్ది ఆశీర్వదించి ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో డప్పుచప్పుళ్ళ, టపాసుల మోతల మధ్య అతిథులకు స్వాగతం లభించింది. ఇది ఇలా ఉండగా ప్రచారానికి వెళ్లిన వినోద్ కుమార్, చల్మెడ సమక్షంలో వేములవాడ పట్టణంలోని విశాల షాపింగ్ మాల్ అధినేత వేముల శ్రీనివాస్‌తోపాటు త్రిశూల్ స్టీల్, ఫర్నిచర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అధినేత జవ్వాజి సుమన్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వినోద్ కుమార్, చల్మెడలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజుల అధ్యక్షతన స్థానికులనుద్దేశించి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మాట్లాడారు. గతంలో తాగునీరుకు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్న పట్టణ ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించిందని, రాష్ట్రంలోని మహిళల కొరకు న్యూట్రిషన్ కిట్, మాత శిశు సంరక్షణ కేంద్రాలు, కెసిఆర్ కిట్ వంటి ఎన్నో గొప్ప పథకాలు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని, రాబోయే రోజుల్లోనూ సౌభాగ్యలక్ష్మి పేరుతో మరో గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. బంగారు తెలంగాణాగా మారాలన్న, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్న సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, ఆయా వార్డుల కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగంపేట గ్రామ శివారులో కారు బోల్తా

**- మహిళకు తీవ్ర గాయాలు**



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై బుధవారం కారు అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లడంతో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. కారు అదుపు తప్పి పల్టీ కొట్టి పక్కన పొలంలోకి దూసుకుపోవడంతో కారులో ఉన్న ఒక మహిళకు, మరో వ్యక్తికి గాయాలు అయ్యాయి. కోరుట్ల నుంచి వేములవాడకు వెళ్తున్న కారు ఈప్రమాదానికి గురైంది. స్థానికుల సహాయంతో గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా దుర్గామాత శోభయాత్ర



చందుర్తి, ప్రభాతవార్త.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గమాత శోభయాత్ర బుధవారం రాత్రి వైభవంగా, చందుర్తి మండల కేంద్రంలో లయన్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గమాతను డప్పు చప్పుళ్ల, డిజె సౌండ్, మహిళల కోలాటాల మధ్య శోభయాత్ర నిర్వహించి, రాత్రి దుర్గ మాతను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## నేడు పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



చందుర్తి, ప్రభాతవార్త.

పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా 26వ తేదీ గురువారం సిరిసిల్లలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు. చందుర్తి మండల పరిధిలోని యువకులు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండలంలోని వెల్దేవి, అజింపేట, కొండపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ మ్యానిపెస్టోలో అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం పెయార్ పవర్ చర్చిలో ప్రత్యేక పార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ తీపిరెడ్డి మెగారెడ్డి, గ్రంధాలయ చైర్మన్ విష్ణువర్ధన్ రావు సర్పంచులు పిల్లి శ్రీకళ సుందర, బొమ్మగాని



ప్రవళిక మల్లేష్‌గౌడ్. ఇటికాల కుమారస్వామి, ఎంపీటీసీ బట్ట చిన్న వెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కుభం సోమయ్య, కన్నెబోయిన ఏలెందర్, గొలుసుల యాదగిరి, నాయకులు మహేంద్రనాథ్, సత్యం గౌడ్, బాబు మహాజన్, జగన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాగీర్తి రాజిరెడ్డి అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ..ఈనెల 29వ జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్, గాల్రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటీసీ జెల్లా బిక్షపతి గౌడ్ ఆడేపు శ్రీశైలం, కొమ్ము పాండు, గోపగాని యాదగిరి గౌడ్, వస్పరి విష్ణు, పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసిహులు, గుంటి కృష్ణ, చింతల సంపత్, ములుగు సోమలింగం, నీరటి బాల నరసయ్య, మెండు వెంకట్ రెడ్డి, పుష్పాల నరసింహులు, తోకల



నరసింహులు, ఎస్కె కరీం కోండం రాజు, ధర్మేందర్ సింగ్, మహిపాల్ పెంటపర్తి రవీందర్ రెడ్డి, రేకులపల్లి మహిపాల్ రెడ్డి, కనకుంట్ల వైకుంఠం, బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, పెరుమాండ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టో నమ్మూతూ రైతులు, యువకులు భారీఎత్తున కాంగ్రెస్ చేరికలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన లవారం బుడిగే పెంటయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు బింగి రమేష్‌ల ఆద్వర్యంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రఘునాథపురం గ్రామానికి చెందిన రైతులు ఋుణమాఫిలో నిరాశే మిగిలించారని రైతలు పంటను సరైన సమయంలో కొనుగోలు చేయలేకపోయిన రైతుబంధు సరిలేకపోయే ఎరువు సమయంలో సరపరచలేకపోయారని ధరనిపేరుతో అష్ట కష్టాలు పెట్టి రైతుల భూములను తరమరులు చేస్తూ నరకం చూపిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ రైతులకు అనుగుణంగా ప్రవేశపెట్టారని కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువకులు బిఆర్ఎస్ పార్టీ పెట్టిన మ్యానిఫెస్టులో విద్య ఉద్యోగాల గురించి ఊసేలేదని నిరాశ చెందిన యువతకు రైతులు కలసి పెద్ద ఎత్తున



కాంగ్రెస్ పార్టీలో సమారు 150మంది టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారిని రఘునాథపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ స్వాగతం తెలిపారు.

# ముస్తాబైన కెసిఆర్ ఆశీర్వాద సభ

## స్వచ్ఛందంగా 80 వేల మంది వచ్చే యోచన

*మునుగోడు అక్టోబర్ 25 ప్రభాతవార్త*

నేడు మునుగోడు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులో నిర్వహించే కెసిఆర్ ప్రజా ఆశీరా ్వద సభ అన్ని హంగులతో ముస్తాబైందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం సభ స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని గ్రామాలనుండి స్వచ ్ఛందగా 80వేల పై చిలుకు ప్రజలు పార్టీ కార్యకర్తలు పెద్ ్ద సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయనున్నారు. తెలంగాణ ఉద్యమాల సారధి,రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సభలో మునుగోడుకు ఇచ్చే హామీలకోసం ఎదురు చూస్తున్నారన్నారు. గ్రామాలనుండి తండోపతండాలుగా ప్రజలు కెసిఆర్ మాటలను వినడం కోసం వచే ్చందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చామన్నారు. కెసిఆర్ ఆశీర్వాద సభతో ముచ్చటగామూడవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందుతానానని ఆశాభావ ం వ్యక్తం చేశారు. ఈ కార ్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి,నాయకులు పాల్వాయి గోవర్దనరెడ్డి, పొలగోని సైదులుగౌడ్, దుబ్బ రాజశేఖర్, ఐతగాని విజయ్‌కుమార్ తదితరులున్నారు.





# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది

**- కాంగ్రెస్ కౌన్సిలర్ పెండ్రు రమ**

*మంథని - ప్రభాతవార్త*

రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాలవారికి పూర్తిస్థాయిలో నా ్యయం



జరగలాంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శ్రీపాదకాలనిలో మహిళల ఆధ్వర ్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలు పేదవారికి ఎంతో ఉపయోగపడుతాయని మహలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళకు రూ.2,500, స్థలం ఉన్నవారికి ఇల్లుకట్టుకోవటానికి రూ. 5లక్షలు, చేయూత ద్వార విద్యార్థులకు ఆర్థిక భరోసా అదేవిధంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణ లాంటి అనేక పథకాలను ప్రభుత్వం వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తుందన్నారు. మంథని లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్ ్టతో గెలిపించుకోవాలని రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని శ్రీధర్‌బాబు మంచి స్థానంలో ఉంటాడని ఆమె అన్నారు. శ్రీపాదకాలనిలోని సమస్యలన్నింటిని ప్రభుత్వం రాగానే పరిష్కరం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు లైశెట్టి రజిత, హుస్సేనీబీ, మాజీ వార్డుసభ్యుడు ఆకుల శ్రీనివాస్, ఉరగోండ గణేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో చేరికలు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



తెలంగాణలో సిఎం కెసిఆర్ సంక్షేమ పాలనకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 6వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల నాయకుడు మడ్డి బాపు గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూక రాజు, గీట్ల శంకర్ రెడ్డి, మడ్డి వెంకటేష్, కుర్ర రిషి తదితరులున్నారు.

# దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలందరు సంతోషంగా ఉండాలి

## దుద్దిళ్ల శ్రీనుబాబు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా బధవారం కమాన్‌పూర్ మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని కాంగ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో మంథని నియోజకవర్గం ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. అదేవిధంగా కమాన్‌పూర్‌లోని సుబాష్‌నగర్ యూత్,బాపూజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది

## - కాంగ్రెస్ కౌన్సిలర్ పెండ్రు రమ

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాలవారికి పూర్తిస్థాయిలో న్యాయం జరగలాంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శ్రీపాదకాలనిలో మహిళల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలు పేదవారికి ఎంతో ఉపయోగపడుతాయని మహలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళకు రూ.2,500, స్థలం ఉన్నవారికి ఇల్లుకట్టుకోవటానికి రూ. 5లక్షలు, చేయూత ద్వార విద్యార్థులకు ఆర్థిక భరోసా అదేవిధంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణ లాంటి అనేక పథకాలను ప్రభుత్వం వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తుందన్నారు. మంథని లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టితో గెలిపించుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని శ్రీధర్‌బాబు మంచి స్థానంలో ఉంటాడని ఆమె అన్నారు. శ్రీపాదకాలనిలోని సమస్యలన్నింటిని ప్రభుత్వం రాగానే పరిష్కరం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు లైశెట్టి రజిత, హుస్సేనీబీ, మాజీ వార్డుసభ్యుడు ఆకుల శ్రీనివాస్, ఉరగోండ గణేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆనాడు జనం కోసం జంగల్‌లో ఉండి పోరాడాం

## నేడు ప్రజల కోసం ప్రజాస్వామ్యంగా పోరాడుతాం

## మాజీ నక్సల్స్ స్పష్టీకరణ

మంథని - ప్రభాతవార్త

ఆనాడు జనం కోసం వారి హక్కుల కోసం జంగల్‌లో ఉండి పోరాటం చేశామని ఈ పోరాటంలో అనేకమంది అసువులు బాసారని నేడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యపద్ధతిలో పోరాటం చేసా_మని తమకు ప్రజల మద్దతు ఇవ్వాలని మాజీ నక్సల్స్ బందారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న, దళిత బరేషన్ ప్రంట్ ప్రధానకార్యదర్శి మార్వాడి సుదర్శన్ పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి లేదని ఇది కేవలం కొద్దిమంది చేతిలో బందీగా ఉందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక పోవటంతో పాటు వారి ధాన్యాన్ని కటింగ్‌పేరుతో దోచుకుంటున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని గ్రూప్ పరీక్షలకు నిరుద్యోగులు కష్టపడి చదువుకుని పరీక్షలురాస్తే వాటిని రద్దు చేసి నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం మాడుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే దాని ద్వార మంథని ప్రాంతానికి ఒక్క ఎకరానికి కూడ సాగునీరు అందించే పరిస్తితి లేదన్నారు. నేడు ప్రజాసొమ్మును కాళేశ్వరం ప్రాజెక్టులో పోయగా అదినే కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉందన్నారు. సింగరేణి భూనిర్వాసితుల ప్యాకేజీలో అక్రమాలు అదేవిధంగా ఎఎమ్మార్ కంపెనీలో ఉద్యోగాల దందా చెక్‌డ్యాంల పేరుతో వేల ఎకరాలు వరదముంపుకు గురైనను ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడ పరిహారం చెల్లించలేదన్నారు. ఇసుక క్వారీలమూలంగా ప్రభావిత ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటు బతుకుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ పథకాలైన దళితబంధు, గృహలక్ష్మి, బిసి బందు, డబుల్‌బెడ్‌రూం లాంటి సంక్షేమ పథకాల్లో నాయకుల జేబులు నిండాయి కాని బడుగు బలహీన వర్గాల వారికి ఒరిగింది ఏమిలేదన్నారు. నియోజకవర్గంలో బానిస పాలన హత్యలు దోపిడి దౌర్జన్యాలు మరోవైపు భూకబ్జాలతో బెదిరింపులతో నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. పేదలు ప్రైవేట్ స్కూళ్లకు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లే పరిస్తితి లేదన్నారు. మంథని ప్రాంతాన్ని మహానుభావులు పాలించినను ఇంకా వెనుకబడి ఉందని మంథని ప్రాంతఅభివృద్ధి కోసం ప్రజలను బానిసత్వం నుండి విముక్తి చేయటానికి తాము రానున్న ఎన్నికల బరిలో ఉంటామని వారు తెలిపారు. ప్రజలు తమకు మద్దతు తెలుపాలని వారు కోరారు. ఈ సమావేశంలో సామాజిక ఉద్యమ కార్యకర్త పోరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మావోలు జెట్టి చందు, బొమ్మ బాపురెడ్డి, పసుల పోచయ్య, జంజర్ల శ్రీనివాస్, బూరుగు శంకర్‌గౌడ్, సిరిమల తిరుమల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగం

మంథని - ప్రభాతవార్త

కాళేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్లతో నిర్మించి బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు నిరుపయోగం మార్చిందని న్యూఇండియా పార్టీ ఉపాధ్యక్షుడు జనగామ లక్ష్మినారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మాణం చేసినను వీటిద్వార మంథని నియోజకవర్గంలో ఏలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. లక్షల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు నేడు కుంగిపోవటంతో అవినీతి బయటపడుతుందన్నారు. ప్రాజెక్టు విషయలో ప్రభుత్వం నైతికబాధ్యత వహించి ముఖ్యమంత్రి కెసిఆర్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు వేములు ఆశోక్, మంథని ఇంఛార్జీ పద్మ, జేవిరాజు తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పాలనకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో చేరికలు

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణలో సిఎం కెసిఆర్ సంక్షేమ పాలనకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 6వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అంతర్గాం మండల నాయకుడు మడ్డి బాపు గౌడ్ బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూక రాజు, గీట్ల శంకర్ రెడ్డి, మడ్డి వెంకటేష్, కుర్ర రిషి తదితరులున్నారు.

# అధికారపార్టీ నాయకులు పోడుభూములకు పట్టాలు ఇప్పించకపోవటం సిగ్గుచేటు

## సిఐటియు జిల్లా కార్యదర్శి గణేష్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని ఎస్టీ,నాయకపోడు కులస్తులకు పోడు భూములు ఇప్పించటంలో అధికార బిఆర్ఎస్ నాయకులు పూర్తిగా విఫలం అయ్యారని అర్హులైన వారికి వెంటనే పోడుభూములు అందించాలని సిఐటియు ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన నాయకపోడు ఎస్టీ మహిళలు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ఎన్నికలముందు పోడు భూముల సమస్య ఉన్న ప్రాంతాల్లో తాను కుర్చీవేసుకుని కూర్చోని వారి సమస్యలనలు తీరుసా_నని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజన పుత్రులను మోసం చేశారన్నారు. మంథని మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఒక్క గిరిజన కుటుంబానికి కూడ పోడు భూములు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్లలో పోడు పట్టాలు ఇచ్చినను మంథనిలో ఇవ్వలేదన్నారు. 60సంవత్సరాల నుండి సాగుచేసుకుంటున్న గిరిజన భూముల్లో అటవీశాఖ అధికారులు హరితహారం పేరుతో మొక్కలు పెడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి నాయక్‌పోడులకు ఎస్టీలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్,వేలు ఎల సురేష , సత్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- వాల్ రైటింగ్, పోస్టర్లు, బ్యానర్‌లు తొలగించాలి
- ప్రతిరోజు అంటెండెన్స్‌ను ఆర్వోలు పరిశీలించాలి
- చెక్ పోస్టులలో సెలవులతో సంబంధం లేకుండా 24/7 విధులు నిర్వహించాలి
- ఎఫ్ఎస్‌టీ,విఎస్‌టీ బృంద వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి డా.బీ.గోపి



**కరీంనగర్, ప్రభాతవార్త :** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన బృందాలన్ని పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి డా.బి.గోపి అన్నారు. ఎన్నికల విధులు, బాధ్యతలపై రిటర్నింగ్ అధికారులు, తహసిల్దార్‌లు, ఎఫ్.ఎస్.ట, వి.ఎస్.టీ,ఎంపీడీవోలతో సీపీతో కలిసి ఆయన బుధవారం టెలికాన్ఫరెన్స్ మాట్లాడుతూ .. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకునే క్రమంలో జిల్లాలో ఎన్నికల విదులకు కేటాయించిన సిబ్బంది అందరూ విధులకు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ మొదలగు ప్రభుత్వ పరమైన కార్యక్రమాలలో రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పండుగలు, ఇతర కార్యక్రమాలకు సంబంధించి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజకీయ పార్టీల ప్రతినిధులెవ్వరూ వాల్ రైటింగ్, పోస్టర్‌లు, బ్యానర్‌లను ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. ఇది వరకు ఏర్పాటు చేసిన బ్యానర్‌లను వెంటనే తొలగించాలని, నియోజకవర్గాల వారీగా మీ పరిధిలో ఏమైనా అనుమతి లేని పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లుగా భావించినట్లు అయితే వాటిని సుమోటోగా స్వీకరించి ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే లైన్ బృందాలు, చెక్‌పోస్టులలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రిటర్నింగ్ అధికారులందరూ చెక్‌పోస్టులతో పాటు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. కేటాయించిన సిబ్బందికి అటెండెన్స్, మూవ్ మెంట్ రిజిష్టర్‌లను పరిశీలించాలని తెలిపారు. జిల్లా నుండి కూడా నియోజకవర్గాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు సెలవులతో సంబంధం లేకుండా 24/7 తనిఖీలు చేపట్టాలని, విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సిబ్బంది అందరూ విధిగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. రిటర్నింగ్ అధికారులు ప్రతిరోఉ నివేదికలను పంపించాలన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే ప్రతి ఫిర్యాదులపై తక్షణం స్పందిస్తూ ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవ్వరూ వారి విధులను వదిలి వెళ్ళకూడదన్నారు. రిటర్నింగ్ అధికారులు జారీ చేసే అనుమతులకు సంబంధించిన వివరాలను వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా తెలియజేయాలన్నారు. జారీ చేసిన అనుమతులకు మించి వాహనాలను వాడకుండా చూడాలని, సభలు, సమావేశాల వివరాలు ఖచ్చితంగా బృందాలు వీడియో రికార్డు చేయించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అందరికి ఐడీ కార్డులను జారీ చేయాలని, వీడియో గ్రాఫర్‌లు ఉండేలా చూసుకోవాలన్నారు. అసవరం మేరకు అదనపు సిబ్బందిని కూడా నియమించడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కేంద్రం నుండి వాహనాల కదలికలను పరిశీలించడం జరుగుతుందన్నారు.

**సీపీ ఎల్ సుబ్బారాయుడు మాట్లాడుతూ ..** రాజకీయ పార్టీలు చేపట్టే ప్రచారాలలో, సమావేశాలు, సభలు నిర్వహించే చోటు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. ఎస్ఎస్ఎస్టీ, ఎంసీసీ టీంల సిబ్బంది అందరూ వారి విధులకు సక్రమంగా నిర్వహిచాలని, సిబ్బంది విధులకు హాజరుకానట్లయితే పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనాలు, సమావేశాలకు సంబంధించిన అనుమతులను ఖచ్చితంగా పరిశీలించాలని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, కే.మహేశ్వర్ రాజు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్‌లు, ఎస్ఎఫ్‌టీ, వీఎస్‌టీ బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి. గోపి



**చొప్పదండి ప్రభాతవార్త:** అసెంబ్లి ఎన్నికలను అధికారులు పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. గోపి అధికారులను అదేశించారు. ఈ మేరకు చొప్పదండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడారు. ఈ మేరకు ఉన్నతాధికారులు, పోలీస్‌శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ కలిసి కట్టుగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అసెంబ్లి ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించాలని అన్నారు. పోలీసులు విస్తృతంగా తనికిలను చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఫుల్లా దేశాయ్, మండల తహసీల్దార్ జక్కుల నరేందర్, సిఐ గోపతి రవీందర్, మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్, ఎస్సై ఉపేంద్రచారి, నయాబ్ తహసీల్దార్ వేల్పుల శ్రీనివాస్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు పోలీసులకు సహకరించాలి

మొదటి పేజి తరువాయి..

జిల్లా కేంద్రంలో 300 మంది జిల్లా పోలీస్,కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతును జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ యొక్క ఫ్లాగ్ మార్చ్ ఓల్డ్ బస్టాండ్ తహశీల్ చౌరస్తా ,టవర్ సర్కిల్ తీన్‌ఖని,ఖిల్లగడ్డ,గంజ్ రోడ్డు ప్రాంతాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ





యొక్క ఫ్లాగ్ మార్చ్‌ని జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పట్టణాల్లో కూడా నిర్వహించడం జరుగుతుందని జిల్లా పోలీస్ సిబ్బందికి సహాయంగా రెండు బిఎస్ఎఫ్ కంపెనీల కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు జిల్లాకు రావడం జరిగిందని త్వరలో మరో ఆరు కంపెనీల కేంద్రం సాయుధ బలగాలు జిల్లాకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్‌రావు, భీంరావ్, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు దిపకార్,సునీల్ కుమార్,డిఎస్పీలు రవీంద్రకుమార్, వెంకటస్వామి, రవీంధ్రరెడ్డి, ఇన్స్పెక్టర్లు నటేష్,కోటేశ్వర్, రమణమూర్తి, ఆరిఫ్ అలీఖాన్, ఆర్ఐలు వేణు, రామకృష్ణ, జనిమియా, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిడికె 2వ గనిని సందర్శించిన జిఎం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2వ గనిలోని 4వ సీమ్ 4ఎస్/16 ప్యానెల్‌ను సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ గని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్యానల్‌కు సంబంధించి రక్షణ సూచనలు ఇవ్వడంతోపాటు ఉత్పత్తి, ఉత్పాదకతపై చర్చించారు. అదేవిధంగా భవిష్యత్‌లో గనికి సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన అంశాలను సూచించారు. జిడికె 2, 2ఎ గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా రక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. జిఎంతోపాటు ఏజంట్ చంద్రవేఖర్, కాలరీ మెనేజర్ జె.తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సెక్షన్ ఇన్‌ఛార్జి మాధవ రెడ్డి, సర్వే ఆఫీసర్ దామోదర్, ఇతర అధికారులున్నారు.

# రైతన్నల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ బిఎస్‌పి

- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



**ఓదెల,ప్రభాతవార్త :** ఓదెల మండలం మడక గ్రామంలో నేడు 61వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమంలో భాగంగా బీఎస్పీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష హాజరై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు వివరిస్తూ బిఎస్పి అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మొన్న విడుదల చేసిన మేనిఫెస్టో బహుజన్ రైతు భరోసా గురించి వివరించినారు వరి పంటకు రూ.3000,మద్దతు ధర 100 శాతం పంట కొనుగోలు చేయడం చిరుధాన్యాలకు మద్దతు ధర.రైతన్నల కోసం ఉచిత ఎరువుల పంపిణీ,విత్తనాలు,వ్యవసాయ బోర్లు, పరదాలు, వ్యవసాయ యంత్రాంగంపై 80 శాతం కిరాయి రాయితీ,ఎకరానికి రూ.10000 పంట నష్టానికి 25వేల పరిహారం అందజేత,రెండు లక్షల వరకు వడ్డీలేని రుణాలు,ఐదు లక్షల వరకు స్వల్ప వడ్డీతో రుణాలు ఇస్తామని బీఎస్పీ మేనిఫెస్టోలో పెట్టుమని,కేవలం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే రైతులకు వెన్నంటి ఉండి రైతుల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల ఉపాధ్యక్షులు బోయ సది,మండల ప్రధాన కార్యదర్శి బండ నిఖిల్ కుమార్ యాదవ్, మండల కోశాధికారి ఎండి మెయిన్,కార్యదర్శి ఆరెల్లి వెంకటేష్,ఓదెల మండల నాయకులు బీరం రవి,పిట్టల శివ,కాసర్ల శ్రీనివాస్,మొండెత్తుల సతీష్,స్థానిక గ్రామ బీఎస్పీ నాయకులు తుడి సంపత్,అంబాటి కరుణాకర్‌రెడ్డి, తూడి రాజయ్య, బండారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మిస్తాం

- గత పాలకుల నిర్లక్ష్యంతో మురుగునీరంతా చెరువుల్లో చేరింది
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మిస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. 32వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే తిలకం దిద్ది మండల హారతులతో స్వాగతం పలికిన వార్డు ప్రజలు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచి చాలా సమస్యలు పరిష్కరించి జగిత్యాలను అభివృద్ధి చేసిన,మరోసారి అవకాశం ఇవ్వండి. జగిత్యాలలో డ్రైనేజి సమస్య లేకుండా చూస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాలలో ఏ వార్డులో,ఏ గల్లీలో చూసిన ప్రధానంగా డ్రైనేజి సమస్య ఉందన్నారు. గత పాలకుల అనాలోచిత చర్యల వాళ్ల పట్టణంలోని మోర్లన్నీ నేడు చెరువుల్లోకి చేరుతున్నాయన్నారు. జగిత్యాలలో సైతం డ్రైనేజి పనులు చేపట్టాలని కోరానని, మరోసారి అవకాశం కల్పిస్తే జగిత్యాలలో డ్రైనేజి సమస్య లేకుండా చూస్తా అన్నారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ కోరే గంగమల్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

